అమృతాంజనవాం
త్రామరమంధు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము

300923

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 225 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 18-11-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

పాకిస్తాన్ ప్రభుత్వధోరణికి లోక్‌సభ సభ్యుల ఆందోళన

ఆంధ్రా బ్యాంకు ఉద్యోగి దారుణ హత్య

మద్రాసుకు 30 మైళ్లలో శవం

ఆచూకీ: ఇప్పటికి ఒకని అరెస్టు

మద్రాస్, నవంబరు 16: ఆంధ్రా బ్యాంకు, త్యాగరాయనగరం బ్రాంచి అకౌంటెంటు శ్రీ సూర్యనారాయణ శవం ఇవ్వాళ ఉదయం ఇక్కడికి 30 మైళ్ళలోని పరనూరు గ్రామం దగ్గర దొరికింది. శవంమీద ఆయువుపట్లలో తొమ్మిది కత్తిపోట్లు వున్నాయి.

శవం పంచాయతీ జరిగినతరువాతే చెంగల్పట్ జిల్లా కేంద్ర ఆస్పత్రినుండి జేబాన్ని సాయంత్రానికి ఇక్కడికి చేర్చి రాత్రి త్యాగరాయ నగరం స్మశాన సంబద్ధ దహన సంస్కారం జరిగింది.

శుక్రవారం ఉదయం లింగిచెట్టి వీధిలోని ఆంధ్రాబ్యాంకు హెడ్ఆఫీసు నుండి వస్తూవుండగా శ్రీ సూర్యనారాయణను కారు ఎక్కించినట్లు తెలుస్తోంది.

అంతకు ముందు శ్రీ సూర్యనారాయణ ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులో 18 వేల రూపాయలకు ఒక పార్టీ తాలూకు చెక్కును మార్చుకొని త్యాగరాయనగర్ బ్రాంచి అవసరాలనిమిత్తం 40 వేల రూపాయలు తీసుకొని వెందుకు ఆంధ్రా బ్యాంకు హెడ్ఆఫీసుకు వెళ్ళాడు.

కాషియర్ తో సగరు సిదలాగావుంద నుని చెప్పి కాషియర్ డబ్బు లెక్కపెడుతూవుండగా సూర్యనారాయణ బయటకువచ్చి ఒక నల్లకారు ఎక్కి వెళ్ళాడట. ఆ కారులో మరొకరు వున్నట్లు పారీస్ కార్నరుదగర మరో ఇద్దరు ఉత్తరాదివి స్కూటర్లో ఎక్స్‌ప్రెస్‌లాగా పనిచేసేవారు ఎక్కినట్లు తెలుస్తోంది ఆ కారు హైరోడ్డు లెవెల్ క్రాసింగ్ దాటి మేడ్రాసుదగ్గర వెళ్ళిందట.

రిజర్వు బ్యాంకు భవన నిర్మాణంలో పనిచేస్తున్నవారిలో కొంతమంది కారు నుండి బయటపడటానికి ఇద్దరిమధ్య ఒకవ్యక్తి పెనుగులాడటం చూచామని చెపుతున్నారు. ఆ కారును వారు కొంత దూరం తరుమకు వెళ్లినట్లు వాన కురుస్తున్నందువల్ల మధ్యలో నిలిచిపోయినట్లు కూడ తెలిసింది.

ఆ కారు కాంథంబరకువెళ్ళి చెడిపోయినట్టు, అక్కడనుంచి చాలదూరం దానిని త్రోసుకు వెళ్ళి మరమ్మతు అయినతరువాత ముందుకు సాగిపోయినట్లుకూడ తెలుస్తోంది.

సూర్యనారాయణ శవం గ్రాండ్ సదరన్ ట్రంకురోడ్డు 81/5 మైలురాయి 81/6 మైలురాయి మధ్య పరనూరు గ్రామసమీపంలో ఒక పొదలో కనపడింది. జాబ్బాలో వున్న చేతిపై తొమ్మిది కత్తిపోట్లు వున్నాయి, ఆ ప్రక్కనే నెత్తురుమరకలతోవున్న ఒక చిమటా, చెప్పులజోడుకూడ దొరికాయి. చెంగల్పట్ తాలూకా పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు వి. యస్. మురహరికి శవం దొరికినచోటుకు దక్షిణంగా ఒక మైల్లో నెత్తురుమరకలతోవున్న బట్టలు దొరికాయి. బహుశా అవి హంతకులు కారు తలుపులకు కట్టిన తెరలు అయి వుండవచ్చునుకుంటున్నారు. పారిపోయిన హంతకులు వానిని వదిలేసివుంటారని భావిస్తున్నారు. ఆంధ్రాబ్యాంకు తాలూకు ఒక తాళంచీకూడ అక్కడ దొరికింది.

సబ్ ఇన్‌స్పెక్టరు మురహరి విచారణ జరిపి కత్తిపోట్ల ఫలితంగా మరణం సంభవించినట్లు నిర్ణయించారు. చెంగల్పట్ జిల్లా కేంద్ర ఆస్పత్రి రసిడెంటు మెడికల్ ఆఫీసరు శవపరీక్ష చేశారు. మృతుని బంధువులు చెంగల్పట్ వెళ్లి శవాన్ని గుర్తించారు.

శనివారంనాడు ఆంధ్రా బ్యాంకు చేసిన ఫిర్యాదును పురస్కరించుకొని విన్న నగరపోలీసులు కోడంబాకం అర్బన్ బ్రాంచి లో వుంటున్న కె. నారాయణస్వామి అనే వానిని అరెస్టు చేశారు. ఆ తరువాత పోలీసు ఉద్యోగులు ఇవాళ ఉదయం చంగల్పట్ వెళ్ళారు. అప్పటికే స్థానిక పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసు కమిషనరు ప్రత్యక్ష అజమాయిషీ క్రింద నగర పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

కొందులో వున్నారంటున్న మరో

(రేవ పేజీ చూడుడు)

ప్రావిడెంటుఫండ్ రేటు హెచ్చింపు

యజమానులతో త్వరలో శ్రీ నందా సంప్రదింపులు

న్యూఢిల్లీ, నవంబరు 17: ఉద్యోగులు చెలించే ప్రావిడెంటుఫండుకు 6¼ % నుండి 8 1/3 % కు పెంచేవిషయంగూర్చి యజమానులతో రెండు నెలల్లోగా సంప్రదింపులు జరుపుతున్నట్లు నేడు లోక్‌సభలో ప్రణాళికలు, కార్మికమంత్రి శ్రీ నందా శ్రీ మిత్రకు చెప్పారు.

దక్షిణాది రాష్ట్రాలలో చిన్న నీటివనరుల నిర్మాణం

25 వేల చెరువుల పునరుద్ధరణ

ఆంధ్రప్రదేశ్, మైసూర్, మద్రాస్, కేరళలకు రు 1 కోటి మంజూరు

బెంగుళూరు, నవంబరు 16: రెండవ ప్రణాళికాలంలో చిన్న నీటివనరుల నిర్మాణాలను భారీఎత్తున నిర్వహించటానికి సన్నాహాలు జరుగుతున్నాయని, కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ యమ్. వి. కృష్ణప్ప చెప్పారు.

ఆంధ్రప్రదేశ్, మైసూర్, మద్రాస్, కేరళ రాష్ట్రాలకు కోటి రూపాయలు ఇవ్వటానికి భారత ప్రభుత్వం అంగీకరించింది, ఈ మొత్తాన్ని ముఖ్యంగా బావులు త్రవ్వటానికి, మోటసాగు నిమిత్తం విద్యుచ్ఛక్తిని నిర్వరించేయటానికి, చిన్న చిన్న ఆనకట్టలు మొదలైన బాటి నిర్మాణానికి వినియోగించటం జరుగుతుందని శ్రీ కృష్ణప్ప వెల్లడించారు.

చెరువుల విస్తారంగా వున్న దక్షిణాదిరాష్ట్రాల్లో సర్వే జరిపించి నిర్మాణాలు కొనసాగించటానికి గాను, ప్రత్యేక సిబ్బందిని నియమించవలసినదిగా ఆయా రాష్ట్రప్రభుత్వాలను కోరుతున్నామని వ్యక్తిగా నిశితులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి తెలియజేశారు. ఈ విషయంలో ఒక సమగ్ర మైన పథకాన్ని రూపొందించటంకోసం పనులు, వాటి పరివాహ ప్రాంతాలను యాత్రలు సర్వే చేయించటం జరుగుతుంది.

25 వేల చెరువుల పునరుద్ధరణ

దక్షిణాది రాష్ట్రాల్లోని దాదాపు 25 వేల చెరువుల పునరుద్ధరణకు పథకాలు తయారు అవుతున్నాయి. ఈ కార్యక్రమం అయిదేళ్ళలో పూర్తి అవుతుంది అని శ్రీ కృష్ణప్ప అన్నారు.

ఆహారోత్పత్తిని శీఘ్రంగా హెచ్చించటానికి యీ చిన్న చిన్న నీటి వనరులు ముంచిసాధనము. వీటికి విడిగా ద్రవ్యంకూడా అవసరంలేదు. కాబట్టి

రెండవప్రణాళిక మూడవ ప్రణాళికలలో నీటికి అత్యధిక ప్రాధాన్యం ఉంటుంది. దేశం అంతటిలో ఈతరహా నిర్మాణాలు కొనసాగించటానికి రెండవ ప్రణాళికలో రు 180 కోట్లు కేటాయించటం జరిగింది. ఇందులో వ్యవసాయశాఖ పథకాలకు 75 కోట్లు సమాజాభివృద్ధిశాఖ పథకాలకు 50 కోట్లు కేటాయించారు. ఆహార వ్యవసాయశాఖకు మొదటి మూడు సంవత్సరాలకు యిచ్చిన మొత్తం పూర్తిగా ఖర్చు అయింది. అధికారులు నిర్మాణాలను శీఘ్రంగా జరిపించటానికి యింకా ఎక్కువ ద్రవ్యం కావాలని యిప్పుడు అడుగుతున్నాము. సాంకేతిక సిబ్బంది లేకపోవటంవల్ల యింకా యితర కారణాలవల్ల, సమాజాభివృద్ధి శాఖకృషి అంత త్వరితంగా జరగటంలేదు. అయితే ఆ నిర్మాణాలనుకూడా శీఘ్రంగా ముగించటానికి తగుచర్యలు తీసుకోవటం జరిగింది.

చిన్ననీటి వనరులకింద 90 లక్షల ఎకరాలసాగు

చిన్ననీటి వనరులద్వారా 90 లక్షల ఎకరాలను పారుచేయాలని సంకల్పించాము.

ఈ సంవత్సరారంభంలో, చిన్ననీటి వనరుల నిర్వహణకోసం, దక్షిణాది రాష్ట్రాలకు, మూడుకోట్లదాకా కేటాయించారు. తరువాత, జూలైలో జరిగిన హైదరాబాదు సమావేశంలో, ఈ సంవత్సరాంతంవరకు మరో ఒకటి స్నరకోట్లు యివ్వవలసినదిగా యీ రాష్ట్రాలు కోరాయి. ఆ క్రింద పటేలు మూపాలలోను, యీరాష్ట్రాలు జరిపిన కృషి విగమనించినమీదట,

(రేవ పేజీ చూడుడు)

"ఇప్పటి టోకువర్తకులు ప్రభుత్వ ఏజంట్లవుతారు"

ఆహారధాన్యాల వ్యాపారం: ప్రధానమంత్రి నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 17: ఆహారధాన్యాల వ్యాపారం రాష్ట్రప్రభుత్వాలు నిర్వహించడంవల్ల, ఇప్పు డీవ్యాపారంలో ఉన్న టోకు వర్తకులకు దెబ్బ ఏమీ తగులదని, ఇక వీరు ప్రభుత్వ ఏజెంట్లుగా ఈ వ్యాపారం జరుపుతారని ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ స్పష్టం చేశారు.

ఇవాళ పార్లమెంటు కాంగ్రెసుపార్టీ సమావేశంలో శ్రీ నెహ్రూ దేశం ఆహార పరిస్థితినిగూర్చి పరిశ్రమలను పెంపొందించ వలసిన అవసరాన్ని గూర్చి వివరించారు. జాతీయ అభివృద్ధి మండలిలో ప్రభుత్వధాన్యం వ్యాపారం విషయమై జరిగిన నిర్ణయాన్ని గూర్చి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రస్తుతంవున్న టోకు వ్యాపారస్థులను ఏమీ చెయ్యదని, వారికి లైసెన్సులు ఇచ్చి వ్యాపారం చేయిస్తుందని తెలియజెప్పారు" వారి ప్రభుత్వం తరపున ఈ వ్యాపారాన్ని చేపట్టేటట్లు చేస్తాము" అన్నారు.

ప్రభుత్వం ఈ నిర్ణయంవల్ల ఒకరకం వ్యాపారులకు దెబ్బతగులుతుంది. వారు ఇప్పుడు ఈ టోకువ్యాపారం వున్నారు. ప్రభుత్వం వారిని ఇప్పుడు పార్టీమెంటరీకు తన ఏజంట్లుగా మారుస్తుంది." అనిగూడా శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో తెలియజెప్పారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని కలుపుచేసుకోవడంలో కొన్ని ఇబ్బందులు వున్నాయి. అయినా, ఈ పథకాన్ని సక్రమంగా అమలుజరపాలనే అనుకుంటున్నాము. దేశంలో ఆహారధాన్యాల కొరతనిర్వహిస్తుడు ఈ పథకంయొక్క ప్రయోజనం బాగా కన్పిస్తుంది.

గ్రామాల్లో సహకార సంఘాలు వుండాలి

"అసలు ఈ పథకం సరిగా పని చేయాలంటే, గ్రామాలలో 100 అంతకంటే తక్కువమందితో ఏర్పడినటువంటి సహకార సంఘాలు అంటూ వుండాలి. సహకార సంఘాలు ఎంత చిన్నవిగావుంటే అంతసుంచి. అప్పుడు అందులోవున్న ఒకరికొకరు ఒకరు తెలుసుకోవడం తేలికఅవుతుంది. ఒకరిమీద ఒకరు ఆధారపడుతూ, నష్టం పడుపుకుపోవలసిన అవసరం తెలుస్తుంది. ఇప్పుడు అదిలేదు ఇప్పుడు సహకారి సంఘాలు కేంద్రాలలోగూడా జనానికి ఈ పరస్పర ఆధార ఆధేయభావం సంగతి బాగా అర్థంకాలేదు. ప్రభుత్వమే తమ పనులు చేసి పెట్టాలని ప్రజలు ఇంకా అనుకుంటున్నారు. మనం పంచవర్ష ప్రణాళికలు చేయడంలోవున్న ముఖ్యమైన అర్థం, ఈ పరస్పర ఆధార ఆధేయ భావాన్ని పెంపొందించడమే. అందువల్ల, ఆ భావం బాగా అభివృద్ధి చెందితేకాని, దేశంలో వస్తూత్పత్తిగూడా అధికం కాదు.

ముఖమాటం పరిశ్రమలతో దేశం అభివృద్ధి చెందదు

ఇతర దేశాలనుంచి యంత్రాలను, ఇంకా ఇతర సామగ్రులను దిగుమతి చేసుకుంటూ, ముఖమాటం పరిశ్రమలను నెలకొల్పుకున్నంతమాత్రంతోనే, దేశం దారిద్ర్యం తొలగదు అని శ్రీ నెహ్రూ స్పష్టంగా పేర్కొన్నారు. "మన దేశం మన యంత్రాలు నిర్మించుకోవాలి. అప్పుడు నిజంగా పరిశ్రమలు దేశంలో తలఎత్తినటవుతుంది" అన్నారు.

పని విషయంలోగూడా యంత్రాలను అధికంగావాడుతూ కృషిసంగ్రహ పదతులనుగూడా ప్రచారంలోకి తీసుకురావలసివున్న అవసరాన్ని గూర్చి ప్రధానమంత్రి ఈ సందర్భంలో రెండు మాట చెప్పారు. యంత్రాలను ఎక్కువగా వాడినందువల్ల, నిరుద్యోగం ప్రబలదు. ప్రజలకు వేరువేరు కృషులలో ఉద్యోగాలు చూపించవలసి వుంటుంది గనుక, ఈ నిరుద్యోగపు లేదుప అంతగా బాధించదు" అన్నారు.

విదేశీ ప్రముఖుల రాకలు

ఈ సంవత్సరంలో కెనడా ప్రధాని, జపాను విదేశాంగ మంత్రి, యుగోస్లావియా అధ్యక్షుడు మొదలైన పెద్దలు మన దేశానికి రానున్నారని, వచ్చే సంవత్సరంలో రష్యా అధ్యక్షుడు శ్రీ బొరాసీలోవ్ వస్తారని శ్రీ నెహ్రూ తెలియజేశారు. పాకిస్తాన్‌లో పర్యటనం పూర్తి అయిం తర్వాతి కెనడా ప్రధాని డ్రీ ఫెన్ బేకర్ ఢిల్లీకి వస్తారు. డిశంబరు నెల ప్రాంతాల్లో యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో, నార్వే ప్రధాన మంత్రి, జపాను విదేశాంక మంత్రులు వస్తారు.

పాకిస్తాన్ రాజకీయాల్లో "గిల్బర్ట్ ప్రహసనాలు"

ప్రధానమంత్రి విమర్శ: అప్రమత్తత అవసరం

న్యూఢిల్లీ, నవంబరు 16: పాకిస్తాన్‌లో జరుగుతున్న పనులను గురించి బాధాకరంగా వర్ణించి పూనుకు నేందుకు వీలులేదని, ప్రస్తుత ఎంతమాత్రం తగదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పక్షం సమావేశంలో మాట్లాడుతూ విశదం చేశారు.

అయితే, పాకిస్తాన్ సంఘటనలను గూర్చి పెద్దగా భారతదేశం బాధపడవలసిన అవసరంలేదని గూడా ప్రధాన మంత్రి అన్నారు.

ఈమధ్య రాజీనామాలో భారత హైకమీషన్ కార్యాలయం సమాస్తా (శ్రీ కే. సి. అయ్యర్) పై జరిగినదాడిని గూర్చి, పరిణామాల్లో పాకిస్తానీలు పాటిస్తున్న కొట్లాటలను గురించి గూడా శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో ప్రస్తావించారు. రాజపాహీలోని భారత హైకమీషన్ కార్యాలయం ఉద్యోగి పైకొట్టు పాకిస్తాన్ రైఫుల్ జవాన్లు అమానుష్యులు అసభ్యంగా జరిపారు. ఇది అంతా అంతా చూస్తూవుంటే, పాకిస్తాన్‌లో ఎంతటి అవమానకర మైన పరిస్థితులు ఏర్పడివున్నాయో వ్యక్తం అవుతున్నదని ప్రధాన మంత్రి నేటి సమావేశంలో వివరించారు. "రాజ్ షాహీలో మన ఉద్యోగిని, ఆయన భార్యను వాళ్లు పట్టుకుపోయారు" అని చెప్పారు.

పాకిస్తాన్‌లో జరుగుతున్న సంఘటనలను చూచూవుండగా, తమకు "గిల్బర్ట్ ప్రహసనం" జ్ఞాపకం వస్తున్నదని శ్రీ నెహ్రూ ఈ సభకు తెలియజేశారు. (గిల్బర్ట్, సలివాన్ అనే ఇద్దరు నటులు ఒకప్పుడు యక్షగానాలు ఆడేవారు. ఆ యక్షగానాలలో సర్వం తలక్రిందులుగా వుండేది.) ఇప్పుడు పాకిస్తాన్‌లో మొదట ఒకరు అధికారాన్ని కబళం చేసుకోవడం, ఆ తర్వాత ఇంకొకరు, ఆ అధికారిని త్రోలివేసి ఆ అధికారాన్ని తమవశం చేసుకోవడం అంతా గిల్బర్ట్ ప్రహసనంలాగా వున్నదని ప్రధానమంత్రి చెప్పారు.

ఇరుగుపొరుగు దేశంలో సైనిక నియంతృత్వం చెలుతూ వున్నప్పుడు, మనం అజాగ్రత్తగా వుండటం ఎప్పుడూ పనికి రాదని, సైనిక నియంతృత్వపుదేశాల విధానాలన్నీ, అక్కడి ఒకటి, ఆర

ఖాన్ సాహేబ్ హత్యాభియోగం

హంతకునికి మరణశిక్ష

లాహోరు, నవంబరు 17: ఖాన్ సాహెబ్‌ను హత్యచేసిన నేరానికి ఆటామహమ్మద్‌కు మరణశిక్ష సెషన్సుజడ్జి ఇవాళ్ళ విధించారు.

ఈ హత్యాసేరంలో సంబంధం ఉన్నదని ఖాన్సార్ వాయువదు అల్లామా మష్రీకీపేరచ్చిన అభియోగంలో ఆయన నిర్దోషి అని నిర్ణయించి మష్రీకీని వదలిపెట్టవలసినదిగా ఆదేశించారు. ఈ అభియోగంలో అల్లామా మష్రీకీ కుట్రచేశాడని నేరారోపణలు ఋజువు పెయ్యలేకపోయినా వారని సెషన్సుజడ్జి తీర్పులో ఉన్నది.

ఎన్నికన్యాయస్థానం తీర్పుపై శ్రీ రాజ అప్పీలు

హైదరాబాదు, నవంబరు 17: ప్రణాళికలమంత్రి శ్రీ వి. బి. రాజు తనపదవికి తమ ఎన్నిక చెల్లదంటూ ఎన్నిక న్యాయస్థానం ఇచ్చివతీర్పు మీద బుధవారంనాడు హైకోర్టులో అప్పీలుదాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది.

నియంతల ఇష్టాఇష్టాలపై ఆధారపడి వుంటాయని చెప్పారు. "అందువల్ల మనం ఈ పరిస్థితిని ఎంతో జాగ్రత్తగా చూస్తూ వుండాలి" అన్నారు.

పాకిస్తాన్ మాజీఅధ్యక్షుడు మీర్జా ఇప్పటి అధ్యక్షుడు జనరల్ ఆయూబ్ ఖాన్‌లు, పాకిస్తాన్ వాయువులను గురించి చాలా ఘోరంగా మాట్లాడటం మొదలైన విషయాల కాంగ్రెసు పార్లమెంటు సభ్యులదృష్టికి తెచ్చి "ఈ పరిస్థితులలో మనం పాకిస్తాన్ ప్రజలపట్ల పానుభూతిని చూపించవలసి వున్నదని "ప్రధానమంత్రి వివరించారు.

అరడజనుకుపైగా విరామ తీర్మానాలు: రెండుమూడురోజుల్లో నెహ్రూ ప్రకటన

విదేశవ్యవహారాలపై జరిగే చర్చలో సమీక్షించవచ్చునని సూచన

న్యూఢిల్లీ, నవంబరు 17: ఈమధ్య పాకిస్తాన్‌లో సంభవించిన సంఘటనలకు, పాకిస్తాన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణికి లోక్‌సభ సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. నేడు లోక్‌సభ సమావేశం ప్రారంభం కాగానే వివిధపార్టీల సభ్యులు పాకిస్తాన్‌లోని సంఘటనలకు సంబంధించిన విరామ తీర్మానాలను అరడజనుకుపైగా ప్రవేశపెట్టారు.

భారతదేశానికి సంబంధించినంతవరకూ పాకిస్తాన్‌లోని సంఘటనలను గురించి రెండు, మూడు రోజులలో ప్రకటన చేస్తానని, ఈ విషయాన్ని విదేశాంగ వ్యవహారాలపై చర్చలోగాని, మరో సందర్భంలోగాని లోక్‌సభ చర్చించవచ్చునని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రకటించారు.

ఈ విరామ తీర్మానాలపై తమ అనుమతిని తరువాత తెలియజేస్తానని శ్రీ నెహ్రూ ప్రకటన అనంతరం సభాపతి తెలిపారు.

పాకిస్తాన్ అధ్యక్షుని (జనరల్ ఆయూబ్ ఖాన్) యుద్ధ కెదిరింపులు, భారతదేశ పరిహద్దులలో పాకిస్తాన్ సైనికుల తీవ్ర సంచలనం, భారత దేశంలోనికి అధికంగా పాకిస్తాన్ పాయువు మూకల ప్రవేశం, భారతదేశ శాంతికీ, భద్రతకు ప్రమాదకరంగా ఉన్నాయనీ, అందువల్ల ఈ విషయాన్ని చర్చించాలనీ ఒక విరామ తీర్మానంలో పేర్కొన్నట్లు సభాపతి వెల్లడించారు.

ఢిల్లీలోని భారత డిప్యూటీ హైకమీషనర్ కార్యాలయంలోని అకౌంటెంటు శ్రీ కె. సి. అయ్యర్ పెళ్ళా, ఆయన భార్యపెళ్ళా రెండు రోజుల క్రితం తూర్పు బెంగాల్ రైల్వే స్టేషన్‌లో జరిపిన హింసాకాండను చర్చించాలని శ్రీ హీంబాబువ (ప్రజాసోషలిస్టు) మరో తీర్మానాన్ని ప్రతిపాదించారు.

కమ్యూనిస్టు శాయకుడు శ్రీ యస్. ఎ. డాంగే మూడవ తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఆయూబ్ ఖాన్ పెదరింపుల దృష్ట్యా పాకిస్తాన్‌కు అమెరికా చేస్తున్న సైనిక సహాయం భారతదేశానికి ప్రమాదకరమైనదని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

తూర్పు సరిహద్దులలోని పాకిస్తాన్ సైనికుల, అధికారుల శత్రుచర్యలను చర్చించాలని శ్రీ యస్. వి. గోఖలే కోరారు.

భారతదేశంతో పాకిస్తాన్ యుద్ధానికి తలపడవలసిన ఉంటే పథకాన్ని వెల్లడిపుచ్చాలని రాజా మహేంద్రప్రతాప్ తెలిపారు. భారతదేశంపైపాకిస్తాన్‌దండయాత్ర తమదేశంపై జరిగినట్లే భావిస్తామని ఇరాన్, అఫగనిస్తాన్‌లు ప్రకటించేటట్లు ఆ రెండు దేశాలతోను భారతదేశం సంధి చేసికోవాలని తమ పథకమని శ్రీ మహేంద్ర ప్రతాప్ వెల్లడించారు. ఇది విన్నగానే సభ్యులంతా నవ్వు ఆపుకోలేకపోయారు.

అయ్యర్‌పై హింసాకాండ: త్వరలోనే పాల్‌కు లేఖ

ఢిల్లీలోని భారత డిప్యూటీ హైకమీషనరు కార్యాలయంలో అకౌంటెంటు శ్రీ అయ్యర్ పై జరిగిన హింసాకాండను ప్రస్తావించి,

ప్రధానమంత్రి ఇలా అన్నారు: "ఇది కేవలం ఒక్క వ్యక్తికి సంబంధించినది మాత్రమే కావచ్చు. కాని కొన్ని సమయాలలో వ్యక్తిగతమైనవి చాలా ముఖ్యమైనవి అవుతాయి. ఈ ప్రాముఖ్యతను మనం గుర్తించాం. ఈ సంఘటనపై దర్యాప్తు జరుగుతోంది. అందువల్ల దీనిని గురించి ఇప్పుడే మీ అంతగా చెప్పదలచుకోలేదు. ఈ విషయమై పాకిస్తాన్‌కు లేఖ వ్రాస్తాం. ఇది చాలా ఆభ్యంతరకరమైన సంఘటన."

శ్రీ హీంబాబువా: ఇలాంటిసంఘటనలు మరో రెండు ఉన్నాయి.

శ్రీ నెహ్రూ: గత రెండు, మూడు వారాలలోను అనేకరకాల సంఘటనలు జరిగాయి. వానిలో ప్రతి ఒక్కటీ అంత ముఖ్యం కాకపోవచ్చు. కాని అన్నిటినీ కలిపిచూస్తే, మనకు చాలా ముఖ్యమైనవే.

బాయువా: నెహ్రూ-నూన్ ఒప్పందం, ఇతర ఒప్పందాలు అమలులో ఉన్నట్లు పాకిస్తాన్ ప్రభుత్వానికి తెలిపారా?

శ్రీ నెహ్రూ: ఇదివరలో చేసికొన్న ఒప్పందాల కన్నిటికీ బద్ధులమై ఉంటామని పాకిస్తాన్‌లోని ప్రస్తుత ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించింది. ఇది మనకు సంబంధించి మాత్రమే కాక, అందరికీ సంబంధించి చేసిన ప్రకటన. 'వారు దీనికి కట్టుబడి ఉంటారా, ఉండరా?' అని ప్రత్యేకంగా మనం వారిని అడగవలసిన అవసరంలేదు. వారు దానికి బద్ధులై ఉంటారనే మనం ప్రభుత్వంగా భావిస్తున్నాం; రెండో విషయం—ఆ ఒప్పందాలకు కట్టుబడి ఉంటామని వారే ప్రకటించారు.

అణ్వస్త్ర పరీక్షలు

అమెరికా ప్రతిపాదన

జనీవా, నవంబరు 16: అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలకు అంతర్జాతీయపర్యవేక్షణ వ్యవస్థ స్థాపించడానికి అమెరికా కల్పిస్తూ అమెరికా ఒప్పందం ముసాయిదా ప్రతిపాదించినదని నేడు ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

ఈ ఒప్పందాన్ని మరికొంచి దానిపై సంతకంచేసే దేశాలు అణ్వస్త్ర పరీక్షలను విరమించి, అంతర్జాతీయ పర్యవేక్షణ వ్యవస్థతో సహకరించవలసి ఉంటుంది. ఈ సందర్భంలో ఇక్కడ చర్చలు జరుగుతున్న బ్రిటన్, అమెరికా, రష్యాదేశాల ప్రతినిధులు త్రిండటి సరువార్థం సమావేశ మైనప్పుడు అమెరికా ఆముసాయిదా ప్రతిపాదించినదని, బ్రిటన్ దానిని బలపరచినదని తెలుస్తున్నది.

గొప్ప ప్రారంభం
17-11-58 సోమవారం సా. 5-30 గం.లకు



మద్రాసు ప్రభుత్వ రెవిన్యూ ప్రజాసంబంధాలశాఖామంత్రి
గౌ॥ శ్రీ ఎం. ఏ. మాణిక్యవేలుచే
ప్రారంభోత్సవం జరుపబడును
అంబిస్ కేఫ్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ అనెక్స్
6 & 7, బ్రాడ్వే, మద్రాసు-1.
* ఎయిర్ కండిషన్‌తో రిసెప్షన్ హాలు
* ఎయిర్ కండిషన్‌తో భోజనశాల, * ఎయిర్ కండిషన్‌తో గదులు,
* స్నానాల వసతులు కల్గివుండిన గదులు, ఇంకా అనేక వసతులు గలిగిన

విశ్రాంతి మందిర నిర్మాణం

ఆంధ్రక్రైస్తవ కళాశాల విద్యార్థుల శ్రమదానం

గుంటూరు, నవంబరు 15: ఆంధ్రక్రైస్తవ కళాశాల విశ్రాంతి మందిరానికి నిన్న సాయంకాలం కంకు పూజ జరిగింది. రెవరెండు దేవసహాయం, రెవరెండు స్వీవరీగారలు ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, విద్యార్థినులు, జాతీయ సైనిక విద్యార్థి దళం, ఉత్సాహంతో పాల్గొని శ్రమదానులకు శ్రేయస్సం ప్రారంభించారు. రెవరెండు దేవసహాయం, రెవరెండు స్వీవీ, టి. ఎస్. పాలను, ప్రథమంలో రెండు పలుగులమట్టి త్రవ్వి నిర్మాణ కార్యక్రమం ప్రారంభించారు. అతిథులను చందన తాంబూల పుష్పమాలలతో సత్కరించారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ కళాశాల ప్రిన్సిపాలు టి. ఎస్. పాలను కార్యక్రమ దేశం ప్రజలందరు పేగంతో నుండుకు సాగిపోతున్నదని, ముఖ్యంగా సంఘర్షణ ప్రణాళిక యింత బహుళ ప్రాచుర్యం యింకెక్కడిలోనూ అనులు జరగలేదని, భారత దేశంలో యీ కార్యక్రమం ఎంతో విజయవంతంగా నిర్వహింప జరుగుతున్నదని, ఇటువంటి పునర్నిర్మాణ కార్యక్రమం భారత దేశంలో యిదివరకెన్నడు జరగలేదనీ అన్నారు. పేద పునర్నిర్మాణ కార్యక్రమంతో ప్రభుత్వమే జరుపబడలేనని తలచడం గొప్ప పొరబాటని ప్రజలు గుర్తు అందు భాగస్వాములు కావాలనీ, అందువల్ల కళాశాల చరిత్రలో కూడా దేశం ఒక అపూర్వ అధ్యాయం ప్రారంభం అవుతున్నదని విశ్రాంతి మందిర నిర్మాణంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని శ్రమ దానంచేసి నిజాత్మగుణంగా 'యీ కృషిలో సహకరించేందుకు అవసరం కార్యక్రమం రూపొందించ బడుతున్నదనీ అన్నారు. ఫిలిం ప్రదర్శనం జరిగిన మీదట జాన్ బాబ్ విలియంస్ వందనములు సమర్పించారు.

జాతీయ బీమాసంస్థ ఉద్యోగుల నడవడి

వివియన్‌బోస్ నివేదికను ప్రకటించే అవకాశం

న్యూఢిల్లీ, నవంబరు 16: జాతీయీకరణ కార్పొరేషన్ ఉద్యోగుల నడవడికపై విచారణ జరిపి న్యాయమూర్తి శ్రీ వివియన్‌బోస్ సంఘం సమర్పించిన నివేదికను, ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడానికి ముందు త్వరలో ప్రకటించగలమని ప్రధాన మంత్రి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సభ్యులకు నేడు తెలియజేశారు.

న్యాయమూర్తి శ్రీ వివియన్‌బోస్ సాగించిన విచారణ డిపార్ట్‌మెంటల్ విచారణ అని, అందువల్ల, అటువంటి విచారణ నివేదికలు ప్రకటించవలసిన అవసరం ప్రభుత్వానికి లేదని, కాని, ఈ విచారణ ముఖ్యమైంది గాబట్టి, దాన్ని ప్రకటించాలని తాను అనుకుంటున్నానని అయన వివరించారు.

అయితే, ఆ నివేదికను ఎప్పుడు తాను ప్రకటించగలనో చెప్పలేదు.

జి. జి. దేవస్థానములు, తిరుపతి.

చిత్ర శతక పోటీ

తిరుమల తిరుపతి, శ్రీ వేంకటేశ్వర స్వామివారిని, ఉభయవేద ఆధారంగాలో పద్యరూపంలో చిత్రించుటకై జరుపబడిన పోటీలో ప్రవేశించుటకు అడుగు తేదీ 30-11-58 తేదీ వరకు పొడిగించబడినది. ఇందులో పాల్గొనగోరువారు, తమ దరఖాస్తులతో రు. 10/-చందాతోని లేదా అవకాశాన్ని వినియోగించుకొనవలెను.

ఎక్జిక్యూటివ్ ఆఫీసరు,
జి. జి. దేవస్థానములు, తిరుపతి.

పెద్దాపురం జిల్లా కోర్టు మూవసలు కోర్టు
Sc No. 282/1958

వాది: పెనుగొండ చలపతిరావు, పెద్దాపురం.
ప్రతివాదులు: 1. శ్రీరాం బాబూరావు.
2. యీ రామారావు.

ఈ నెందరున వాది ప్రతివాదులపైని ప్రోమోటు బాకీ రాబట్టుకొనుటకు దావా చేసినందున 1 ప్రతివాదికి తిరిగి నోటీసు నిమిత్తం 24.11.58 తేదీకి బాయిదా వేయబడినది. అరోజున స్వయంగాగాని వకీలుద్వారాగాని హాజరు కానియడల ఎక్సుపార్టీగా తీర్పు చేయబడును. వడ్లమాని సూర్యనారాయణ
వాది అడ్వకేటు.

సదస్సు కౌశలము

శ్రీ యానివర్సిటీ, మెట్రిక్, యస్.యస్.యల్.సి. ప్యాస్ అయిన వారు, తప్పినవారు మా కాలేజి కేంద్రమున 1959 జనవరి, ఏప్రిల్‌లో జరుగు డి.కాం (డిప్లోమా ఇన్ కామర్సు) (ఫిల్లీ లోంబాయి) పరీక్షలకు చదువ వర్తులు. ఇంటర్; డి.కాం., ప్యాస్ అయినవారు బి.కాం చదువబడుదు. ఈ పరీక్షలు ప్యాస్ అయినవారికి ఉద్యోగావకాశములు గలవు. ఆంధ్ర యూనివర్సిటి బి.ఎ;బి.కాం., ఇంటర్, బి.యు.సి. మెట్రిక్ మార్కి 1959 పరీక్షలకు అన్ని గ్రూపు సబ్జెక్టులలో సలహాలకొరకు శిక్షణ యివ్వబడును. వీటికు పరిమితులు వివరములకు 2రు వ.పై. పంపవలయును.

డా॥ జె. బి. యస్. రావ్,
బి.ఎ;ఎం.కాం;పి.ఎచ్.డి. (కామర్సు)
ప్రిన్సిపాల్, జనతా కాలేజి,
బాజ్ రోడ్డు, గుంటూరు-1.

రాష్ట్ర వార్తలు

కనిగిరి

పెనుకబడిన జాతుల పరిస్థితులపై శ్రీ వర్మా వెంకయ్యశాయుడు అధ్యక్షతన శ్రీ గొంట్ల సత్యనారాయణ పనురబేటి శ్రీ పాటి శ్రీరాములు చిత్రపటం ఆవిష్కరించారు. శ్రీ జల్లా వెంకటేశ్వరులు స్వాగత పలికారు. నృత్య, సంగీత పోటీలు, బహుమతి ప్రదానం జరిగాయి. శ్రీ బి. వి. నారాయణ, శ్రీ బి. సి. పుల్లయ్య, ప్రసంగించారు. శ్రీ ఆకుల అంజనేయులు వందనమర్పించారు.

కాకినాడ

కాకినాడ పి. ఆర్. కళాశాల వాణిజ్య సంఘ ఆధ్వర్యాన జరిగిన సభలో శ్రీ కె. వి. జానా, శ్రీ బి. వి. రామారావు అమెరికా, ఇంగ్లాండు దేశాలలోని వాణిజ్య విద్యావిధానం, విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల జీవిత విధానం, అనే విషయాలపై ప్రసంగించారు. ఈ సభకు శ్రీ ఆర్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ బి. డి. ప్రసాదరావు వందనమర్పించారు.

బుందరు

జిలా వెనుకబడిన జాతుల సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. రామమూర్తి అధ్యక్షతన ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయ బి. ఎ. పరీక్షలలోఉత్తీర్ణులైన శ్రీ గొల్లేరు పుల్లయ్య గౌరవార్థం సభ జరిగింది. శ్రీ వెంకటేశ్వరరావు, యడ్ధనపూడి శ్రీ రామమూర్తి, ఆళ్ళ వెంకట్రాయుడు, కొనగళ్ళ గణపతి, గారలు మాట్లాడారు. శ్రీ యం. కృష్ణమూర్తి వందన మర్పించారు.

రావిపాడు

9 వ తేదీన శ్రీ ధన్వంతరి జయంతి సభ శ్రీ పి. సుబ్బరామయ్య ఆస్పత్రిలో జరిగినది. శ్రీ యస్. బాలకోటి రెడ్డి అధ్యక్షతన వహించారు. శ్రీ పి. సుబ్బరామయ్య జయంతి వైద్య వృత్తిలో ఆయుర్వేద విధులను, ఆరోగ్య పాలనమును, వివరించారు.

ఉండ్రాజవరం

నరుకుల సమ్మేళన కార్యక్రమ సమావేశం ఈనెల 8-వ జరిగింది. డిసెంబరు 8-వ తేదీనుండి 14-వ తేదీవరకు జరుగనున్న శ్రీ ధన్వంతరి జయంతి సప్తాహ సందర్భంలో, ఉండ్రాజవరం, తణుకు, పెరవలి ఫిర్కాలలోని 14 గ్రామాలలో "పండితి" గంగరాజు వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రిగారి జాయకశాస్త్ర, శ్రీయుతులు జి. వేంకటశాస్త్రి, ఎ. వి. అప్పలాచార్యులు, పి. వి. లక్ష్మణాచార్యులు, ఎ. పాండురంగారావు, కె. రంగయ్య, పి. సూర్యనారాయణ, జి. సూర్యనారాయణ శాస్త్రి, శ. లక్ష్మణరావు, కె. కనకరాజు గారలు పాల్గొని, ఆరోగ్య ప్రచార యాత్ర వారం రోజులు జరపాలని తీర్మానించారు.

అక్కుపల్లి

శ్రీరామ పుష్ప భాండాగార పుద్వితీయ వార్షికోత్సవం 5వ తేదీన జరిగింది. ఉదయం జండా వందనం శ్రీ పివి. టి. నాయుడు జరిపారు. జాతీయ గీతములు చి॥ కోడ వరలక్ష్మి రాయ్, నింగుపల్లి శాంతికుమారి ఆలాపించారు. గ్రంథాలయ ప్రారంభోత్సవం శ్రీ ఎస్ సింహాచలం అధ్యక్షతన ఈ సమారంభం జరిగినది. ముఖ్యాతిథులు అల్పాహార విందు అనంతరం, పాఠకుల ప్రధానోపాధ్యాయులు శ్రీ మోహన కమలనాథం సభకు అధ్యక్షత వహించారు. గ్రంథాలయాధ్యక్షులు శ్రీ కోడ కొమన్న సభికులకు స్వాగతమిచ్చారు. కార్యదర్శి శ్రీ మోహన శుక్రవారి సంవత్సరాంతర నివేదిక సభికులముందు చదివారు.

విడుదలలు

కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షతన ప్రిన్సిపాలు శ్రీ జి. వి. సుబ్బరామయ్య అధ్యక్షతన విజిన్ సంద్రపాల్ జయంత్యుత్సవం జరిగింది. శ్రీ జి. శ్రీ మన్నారాయణ, శ్రీ కొత్తి సత్యనారాయణ ఉపన్యసించారు.

హంసవరం

శుభకార పట్టాభిషేకానికి శ్రీ జాజుర చిన సీతారామస్వామి ప్రారంభించారు. విశాల సహకార పరపతి సంఘం ఈ కార్యక్రమాలు నిర్వహించింది.

జగ్గయ్యపేట

జీవిత భీమా బిందు దివిజన్ మేనేజరు శ్రీ ఎ. మూర్తి శ్రీ చిన సుందర్ధలో జారి గౌరవార్థం పంచాయతీ అధ్యక్షులు శ్రీ పామిశెట్టి విశ్వనాథం సభలో చేశారు. శ్రీ వేమల వెంకటేశ్వర్లు, శ్రీ శాదం రాములు ప్రసంగించారు. ఒడంబడిక రద్దు చేయాలి అని గా కోరుతూ తీర్మానించారు.

వినుకొండ

శాలాకా ఆయుర్వేద ప్రశాంత సభ శ్రీ శిరిపురపు, నేతుమూడిన రావు అధ్యక్షతన 12 వ జరిగింది. శ్రీ బి. వెంకటేశ్వరరావు స్వాగత మిచ్చారు. శ్రీ కవి రాజమోహన్ సభకు ప్రారంభించారు. శ్రీ యం. ఎ. సుబ్బాన్, గోపాలుని వెంకటకృష్ణ మూర్తి, యం. సత్యనారాయణ, యస్. నారాయణ గారలు మాట్లాడారు.

గుడ్లవల్లేరు

శ్రీ సత్యనారాయణస్వామి ఆలయం ఆవరణలో విజ్ఞాన లలితకళా సమితి అధ్యర్యమున ఇటీవల జరిగిన సభలో శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి భారత విజ్ఞాన సమితి గూర్చి ఉపన్యసించారు. శ్రీ పి. సత్యనారాయణ సభకు అధ్యక్షతవహించారు.

బనగానిపల్లె

శ్రీ స్వామి దయానంద సరస్వతి వర్ధంతి 11 తేదీన శ్రీ హంసా నందాశ్రమంలో జరిగింది. శ్రీ హంసానంద సరస్వతి ప్రసంగిస్తూ శ్రీ దయానంద సరస్వతి జీవితవిశేషాలను, వివరించారు.

భిక్షుక వృత్తి నిర్మూలనం

హైదరాబాదు: పురపాలక సంఘం పథకం

హైదరాబాదు, నవంబరు 16; నగరంలో బిచ్చగాండ్రు లేకుండా చేయాలని పురపాలక సంఘం తీవ్రంగా యోచిస్తున్నట్లు మేయరు కృష్ణస్వామి ముదిరాజు తెలియజేశారు.

వర్తకా ప్రతినిధులతో భిక్షుక గృహం ఏర్పాటుకు పురపాలక సంఘం బడ్జెటులో ఈ సంవత్సరం 9 వేల రూపాయలు యేర్పాటు చేసినట్లు కూడా మేయరు చెప్పారు. వందమంది భిక్షుకుల పునరావాసంతో ఈ గృహం ఏర్పాటు అవుతుంది. ఇందుకు అయ్యే ఖర్చులో సగం భరిస్తామని కేంద్రప్రభుత్వం చెప్పారు.

వెంకటగిరి సహకార విక్రయశాల పాలకవర్గం

వెంకటగిరి, నవంబరు 18: వెంకటగిరి కో-ఆపరేటివ్ స్టోర్సు సర్వసభ్య సమావేశం శ్రీ కేపల్లి రాజగోపాలరావు అధ్యక్షతన జరిగింది. క్రిందివారిని మూడవ డైరెక్టరుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ కె. రాజగోపాలరావు శ్రీ కె. వి. యస్. ధర్మారావు, శ్రీ జి. వి. కృష్ణారావు. కె. విశ్వనాథం లోకా వెంకట్రాయయ్య శ్రీ యం. వెంకటరత్నం, శ్రీ పి. శేషనుపాయుడు, శ్రీ ఓరుగంటి శేషయ్యశెట్టి, శ్రీ యస్. దర్శపు, మహమ్మద్ పాహెబు గారలు.

తెనాలిలో అగ్నిప్రమాద నివారణ వారోత్సవం

తెనాలి, నవంబరు 14: అగ్నిప్రమాద నివారణ వారోత్సవాలను పురస్కరించుకొని ఇటీవల పురపాలక సంఘాధ్యక్షతన పాఠశాల అటల మైదానంలో సభా సెట్ జడ్డి శ్రీ కె. సి. పాల్ అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ అ. ఆ. గోపాలకృష్ణమూర్తి ప్రసంగిస్తూ, ఈ పట్టణంలోని అగ్నిప్రమాద నివారణ కేంద్రంలో రెండు ఇంజన్‌లు మాత్రమే ఉన్నాయనీ, వీటిలో ఒకటి చెడిపోయినందువల్ల పాఠశాల అవసరాలు తీరటంలేదనీ, అందువల్ల కనీసం మరొక ఇంజన్ ఉంచాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా సంభవించే కాలంలో కొన్ని ముఖ్యమైన పోట్ల తాత్కాలికంగా అగ్నిప్రమాద నివారణ కేంద్రాలు పెట్టాలన్నారు. ప్రతి రెండు మూడు గ్రామాలకు తగిన పాలనాశాఖ టెలిఫోన్ సౌకర్యాలు కలిగించాలనీ, లేకపోతే అగ్నిప్రమాద నివారణ దళం వల్ల కలిగే ప్రయోజనం ఏమీ ఉండదనీ అయన హెచ్చరించారు. పురపాలక సంఘ కమీషనరు శ్రీ పి. జాగర్లమూడి నాయుడు కూడా ప్రసంగించారు. జిల్లా అగ్నిప్రమాద నివారణ దళం సహాయాధికారి శ్రీ టి. హెచ్. రంగారావు వందన సమర్పణం చేశారు.

సభానంతరం అగ్నిప్రమాద నివారణదళం కార్యక్రమాల ప్రదర్శన, ఊరేగింపు జరిగాయి. (స్వ. వి.)

తెనాలి కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం

తెనాలి, నవంబరు 14: పట్టణ కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం ఇటీవల మాదూరులో జలపాటు శ్రీయుతులు కె. వీరయ్య, వి. సుబ్బారావు, పి. మదాన్ అధ్యక్షతన జరిగింది.

పట్టణ సంఘం పునర్వ్యవస్థీకరణ గురించీ, స్థానిజనుల సంఘటనలో ఈ సంఘం నిర్వహించిన పాత్రను గురించీ శ్రీ ఆర్. అమృతయ్య ప్రతిపాదించిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. సంఘ కార్యవర్గానికి శ్రీ ఆర్. హైమారావు కార్యదర్శిగానూ మరో 11 మంది సభ్యులుగానూ ఎన్నికయ్యారు. 12 మందిసభ్యులు తెలూకా సంఘ మహాసభకు ప్రతినిధులుగా ఎన్నికయ్యారు.

శ్రీయుతులు కె. కోటేశ్వరరావు, బై. రాజరత్నం మృతికి సంతాపం తెలిపింది. (స్వ. వి.)

'ప్రపంచనాయకుడు శ్రీ నెహ్రూ'

ప్రధాని జన్మదినోత్సవ సభలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని జోహార్లు

రాష్ట్రంలో ఊరూరా ఉత్సవాలు

రాష్ట్రంలో గోవధ నిషేధ సభలు

త్వరగా చట్టం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

కాకినాడ, నవంబరు 11: దేశంలో లక్షలాది గోవుల్ని, దంపుతూంటే మూగుతూ ఊరుకుని విదేశాలనుంచి పాలడబ్బాలు దిగుమతి చేసుకోవడం, అవివేకము, శోచనీయమూ నని శ్రీ కాకుత్స్థానందస్వామి మొన్న జరిగిన గోపాలమిత్ర ఉత్సవసభలో విమర్శించారు. శ్రీ ఎ. వి. నాగేశ్వరరావు అధ్యక్షతన వహించారు.

శ్రీ ప్రకాశరావు గోమాతను గూర్చి పద్యాలు పఠించారు. శ్రీ పురాణ పండా రామమూర్తి గోమాతకు ఆదికాలంనుంచీ గల ప్రాధాన్యం వివరించారు. గోపూజ ప్రాముఖ్యం తెలిపారు. శ్రీ గణపతి రాం ఆర్. త్రివేది త్వరలో గోవధ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించ గలదన్న ఆశాభావం వెలిబుచ్చారు. జంతుబలి నిషేధానికి శ్రీ గాంధీ జీవన కారుణ్య సంఘం చేస్తున్న కృషిని శ్రీ కాకుత్స్థానందస్వామి వివరించారు. అవసరమైతే గోవధనిషేధానికి సత్యాగ్రహానికైనా తాము సిద్ధమే నన్నారు. శ్రీ అవసరాల రామారావు ప్రసంగించారు. శ్రీ పేలూరి వెంకట్రామయ్య వందన మర్పించారు. తిరువాత ఎడ్లు, గొర్రెలు, అవుదూడలను, ఏ పరిస్థితుల్లోనూ వధించరాదని విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

గుంటూరు

16 వ తేదీ సాయంత్రం గాడీయా మఠంలో గోవర్ధనోత్సవం జరిగింది. శ్రీ నడింపల్లి నరసింహారావు మఠము, దైవభక్తి ప్రాముఖ్యం వివరించారు. శ్రీ పచ్చిపులుసు సుబ్రహ్మణ్యం మఠం కార్యకలాపాలు తెలిపారు. శ్రీరంగం ఆంజనేయులు ఆలయనిర్మాతలు శ్రీ గుంటూరు సుబ్రహ్మణ్యంను స్మరణకు తెచ్చి భగవద్భజన చేయించారు. శ్రీ నందలాల్ బ్రహ్మచారి ఉపన్యసించారు.

నరసారావుపేట

ఈనెల 9 వ తేదీన గోపాష్టమినిర్వాహక సంఘం శ్రీ పట్టాభి రామస్వామి వారి ఆలయంలో సమావేశమై గోమాతను పూజించి, దానిప్రాశస్త్యం పాడులకు వివరించారు. వారు గోమాతలను ముందుపుంచుకొని "గోసంతతి వర్ధిల్లాలి, ప్రభుత్వము చట్టరీత్యా గోవధను నిషేధించాలి" అనే నినాదాలతో పురవీధులలో సైకిళ్ళపై పురోగమించారు.

ముల్కనూరులో

గ్రామ దేవాలయంలో గ్రామ పెద్దలు 9 వ గోపాష్టమీ ఉత్సవాలను జరిపేందుకు గోహత్యా నిరోధ సమితి అధ్యర్యాన సమావేశం జరిపారు. శ్రీ రేవా కోటేశ్వరరావు, గోప్రాముఖ్యం గోహత్యా నిరోధ కానన అవశ్యకత, నిరోధ సమితి యింతవరకు యాచరించిన తంలో జరిపిన కృషిని విపులీకరించారు. ఆంధ్ర ప్రభుత్వం ఈ గోపాష్టమిలోగా మన ప్రాంతంలో గోవధను చట్టరీత్యా నిషేధించి గోసంపద జరపాలని తీర్మానం ఆమోదించారు.

కుంచేపల్లెలో

ఈ నెల 9 వ తేదీన గోహత్యా నిరోధ సమితివారు ప్రాంత వ్యాప్తంగా తీసుకున్న ఉద్యమ సందర్భంలో కుంచేపల్లెలో బహిరంగసభ జరిగింది. శ్రీ పేరం చిన సుబ్బారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. రాత్రి జరిగిన ఈ సభ శ్రీ పన్నాల యోగయ్య పాడిన "వందే మాతరం" జాతీయ గీతంతో ప్రారంభమైనది. శ్రీ యోగయ్య గోమాత ప్రాశస్త్యాన్ని తెలియజేసే 'కరుణ శ్రీ' వారిని పాటను పాడారు. సభలో సంఘ ప్రచారకులు జారాయణ ఖాన్‌సింగ్ గారు, నెల్లూరు జిల్లా జనసంఘ కార్యదర్శి మువ్వల శ్రీహరి రావు గారు, ఉపన్యసించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని సత్వరమే గోహత్యను చట్టరీత్యా నిషేధించ వలసిందిగా కోరుతూ తీర్మానం ఆమోదించారు.

కర్నూలు, నవంబరు 16: "శ్రీ నెహ్రూ భారతీయులకే కాక ప్రపంచానికంతటికీ నాయకుడు. 69 సంవత్సరాలు నిండినా ఆయన ఈ నాడుకూడా యువకునివలె అనేక సమస్యలకు పరిష్కారాలను సాధిస్తున్నారు. భగవంతుడు ఆయనకు దీర్ఘ ఆయురారోగ్యాలు ప్రసాదించి, ఇలాంటి ఉత్సవాలు ఇంకా ఎన్నో సంవత్సరాలపాటు జరుపుకొనే అవకాశం మనకు కలిగించాలని ప్రార్థిస్తున్నాను." అని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడికిలి రంగారెడ్డి 14 వ తేదీన అత్మకూరులో ఏర్పాటైన ప్రధాని జన్మదినోత్సవసభలో ప్రసంగిస్తూ జోహార్లు అర్పించారు.

ఈ సందర్భంలో అత్మకూరు మండల పట్టణ కాంగ్రెసు సంఘాల అధ్యర్యాన శ్రీ రంగారెడ్డికి సన్మాన సభ కూడా జరిగింది. సభకు ఎనుబ సభ సభ్యుడు శ్రీ మద్దూగు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. వెంకట సుబ్బయ్య, ఇ. అయ్యపురెడ్డి, ఎస్. కె. లింగం, రామకృష్ణారెడ్డి ప్రభృతులు శ్రీ రంగారెడ్డికి స్వాగతం చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు: "భారతదేశానికి ఇది శుభదినం. శ్రీ నెహ్రూ ప్రజల అభిమాన నాయకుడు. బాలల దినోత్సవం కూడా ఈ వేళ జరగటం సంతోషదాయకం. కమ్యూనిస్టులు శ్రీ నెహ్రూను విమర్శించడం శోచనీయమైన విషయం. ఈ నాడు కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వాన్ని నడుపుతున్న కేరళ రాష్ట్రంలో శాంతి భద్రతలే లేకుండా పోయాయి."

శ్రీయుతులు పి. వెంకటసుబ్బయ్య, అయ్యపురెడ్డి, నిష్ణర్తి వెంకటసుబ్బయ్య, జిల్లాలో జరిగిన అభివృద్ధికార్యక్రమాలను, కాంగ్రెసు చేసిన ప్రజాసేవను వివరించారు. శ్రీ ఎస్. లింగం వందన సమర్పణం చేశారు.

సభా ప్రారంభంలో శ్రీ రంగారెడ్డిని పురప్రముఖులు ఊరేగించారు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఇ. మహానందిరెడ్డి, సంధ్యాలతాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీయుతులు జి. వెంకటరెడ్డి, బి. రామిరెడ్డి, బండి ఆత్మకూరు శివారెడ్డి, జి.సి. సుబ్బయ్య, కె. నరసింహం అయనవెంట ఉన్నారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు గిద్దలూరునుంచి ఆత్మకూరు వస్తూండగా ఎ. కోడూరు, పంతిజూటూరు, బండి ఆత్మకూరు, పరమటూరు గ్రామాల ప్రజలు ఆయనకు స్వాగతం చెప్పారు.

బందరు

బందరు, నవంబరు 16: ప్రధాని శ్రీ నెహ్రూ 69 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, 14 వ తేదీన రాష్ట్రంలోని పలుచోట్ల ప్రజలు వేడుకలు జరుపుకున్నారు. ఉత్సవాలలో పేలాది బాలలు, అధికార, అనధికార ప్రముఖులు పాల్గొన్నారు.

జిల్లా బాలానంద సంఘం పట్టణ శాఖ అధ్యర్యాన జరిగిన ఉత్సవాలకు జిల్లా కలెక్టరు శ్రీ బి. సి. గంగూలీ అధ్యక్షతన వహించారు. ప్రభుత్వ న్యాయవాది శ్రీ మునుగూరి శేషగిరిరావు (సంఘ కార్యదర్శి) సభికులకు స్వాగతం చెప్పారు. పిల్లలు జానపద నృత్యం ప్రదర్శించారు. శ్రీమతి గంగాపాధ్యాయ బహుమతులు పంచిపెట్టారు. పిల్లల సంక్షేమ సంఘం జిల్లా శాఖ యాజమాన్యంలోకూడా ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి జాతీయ కలెక్టరు అధ్యక్షత వహించారు. సంఘ కార్యదర్శి శ్రీ కె. వి. శ్రీనివాసన్ స్వాగతం చెప్పారు. రెండుచోట్ల జరిగిన ఉత్సవాలకు అనేకమంది పిల్లలు హాజరయ్యారు.

విశాఖపట్టణంలో

ఆంధ్ర బాలానంద సంఘం అధ్యర్యాన జరిగిన ఉత్సవాలకు శ్రీ నవాది పాపిరాజు అధ్యక్షత వహించారు. "నెహ్రూ—విశ్వశాంతి" అనే విషయంపై పిల్లలకు వక్తృత్వ పోటీలు జరిగాయి. శ్రీయుతులు కె. ఎన్. రంగనాయకులు, సి. హెచ్. రఘుబాధరావు న్యాయమూర్తులుగా వ్యవహరించారు. చిరంజీవులు బి. రామకృష్ణరావు ((ప్రథమ) పి. జి. దీనబంధు (ద్వితీయ), కె. రామచంద్రర్ (తృతీయ) టి. శ్రీప్రసాదరావు, కందాళ విజయలక్ష్మి ((ప్రత్యేక) బహుమతులు లభించాయి. శ్రీ జి. వి. రామదాసు కుమారి కె. సరస్వతి పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. శ్రీ జి. వి. సీతారాం వందన సమర్పణం చేశారు.

పీలూరులో

పట్టణ కాంగ్రెసు సంఘం, జిల్లా మహిళా సంఘం యాజమాన్యాన కాంగ్రెసు శతవసంవత్సర బాలల ఉత్సవం జరిగింది. జిల్లా కలెక్టరు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు, మనుమురాలు చిరంజీవి జాయ్ దేవియల్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. సెయింట్ థోమాస్ కళాశాలలో అంతర్జాతీయ శాంతి సంక్షేమ నిధి జిల్లాశాఖ యాజమాన్యాన బాలల సమావేశం జరిగింది. విశోద ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి. ఈస్ట్ ఇండియా కార్పొరేషన్ వారు పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

భూసంస్కరణలు: గోపాలన్ సూచనలు

ఏలూరు, నవంబరు 18: భూసంస్కరణల విషయమై హైదరాబాదు కాంగ్రెసు నియమించిన ఉపసంఘం చేసిన సూచనలకు కూర్పు చేసి విడుచుతూ కాంగ్రెసు ప్రభుత్వాలు ఈ ఏడాదంతా అలక్ష్యంచేయక తగ్గ కార్యక్రమాలు అమలు చేయాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్న విలేకరుల గోష్ఠిలో సూచించారు.

1. కౌలుదార్లను భూములనుండి ఏ కారణం వల్లనైనా సరే వెళ్ళగొట్టకుండా ఉండేట్లు వెంటనే ఆర్డినెన్సులు జారీచేయవలసిందని రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించాలి. ఈ విషయంలో జాప్యంజరిగినకొద్దీ కౌలుదార్లను తొలగించడం హెచ్చౌతుంది.

2. భూస్వాములు భూములను తమ మిత్రులు, బంధువులు ఇతరులు పేర్లమీద బదిలీచేయడాన్ని అరికట్టాలి. వెంటనే ఈ విషయమై ఆర్డినెన్సు జారీచేస్తూ, ఆర్డినెన్సు ప్రకటన అనంతరం జరిగిన మార్పిడి తెల్లదనిని ప్రకటించాలి. హైదరాబాదు ఆంధ్రలలో కల్గిన అనుభవాన్నిబట్టి, ఈలా చేయకపోతే, గరిష్ఠపరిమితి నిర్ణయం జరిగినతరువాత, పంచిపెట్టేందుకు భూమిమాత్రం ఏమీ ఉండదని తేలింది.

ప్రభుత్వాల అధీనంలోఉన్న పాడుకాని భూములు, పాడుకు లాయకీయైన బంజరుభూముల విషయంలో ఏ గ్రామానికాగ్రామంలో పంట పేర అన్ని పార్టీలుకల సంఘాలను ఏర్పర్చి వాటిద్వారా భూములను పంపకం చేయించాలి.

ముఖ్య ఫిర్యాదులను తొలగించి ప్రభుత్వమే ఆహారధాన్యాల టోకు వ్యాపారం చేయడంద్వారా, వాని ధరలను స్థిరీకరించడానికి పూనుకోడం మంచిదే - కాని ఆహారధాన్యాలంటే ప్రభుత్వద్వయానికి విద్యుత్తు మాత్రమే అనివుంటే, వానిలో పప్పుధాన్యాలను కూడా చేర్చకలసి ఉంటుంది. ప్రభుత్వం ప్రతి పట్టణంలోను, పప్పుదినుసులను యితరవస్తువులు సరసమైన ధరలకు విక్రయించే దుకాణం కనీసం ఒకటియైనా స్థాపించి, వాని ధరలను అదుపులో ఉంచాలి.

ఆహారపదార్థాల టోకువ్యాపారస్తులకు లైసెన్సు వచ్చేవిధానంతోబాటు, సహకార సంఘాలద్వారాకూడా ధాన్యం కొనుగోలును ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఈ విషయంలో ఫలితాలు ప్రభుత్వం ఈ విధానం అనులు పర్చే విధానంమీద ఆధారపడి ఉంటాయి."

మార్కెట్ ధరలు

రేపల్లె పశువైద్య శాలకు సహాయం

పురపాలకసంఘంనిర్ణయం

రేపల్లె, నవంబరు 14: ఈ పట్టణంలోని పశువైద్యశాలకు ఐదు సంవత్సరాలపాటు, ఏటా రు 3 వేలు చొప్పున ఇవ్వాలని పురపాలకసంఘం ఇటీవల సమావేశమై నిర్ణయించింది.

సమావేశానికి శ్రీ జి. విజయరామయ్య అధ్యక్షత వహించారు.

మెయిన్‌రోడ్డులో గడియార స్తంభాన్ని నిర్మించాలనీ, పురపాలకసంఘ కార్యాలయంవద్ద విద్యుద్దీపాలతో పని చేసే సైరన్ నెలకొల్పాలనీ సమావేశం నిర్ణయించింది. (స్వ. వి.)

కొప్పరపు సుబ్బారావు స్మారక కళోత్సవాలు

గొల్లపూడి, నవంబరు 18: కొప్పరపు సుబ్బారావుస్మారక నాటకకళాపరిషత్ కార్యదర్శి శ్రీ సుపర్ల వెంకటరత్నం ఇలా వ్రాస్తున్నారు.

శ్రీ కొప్పరపు సుబ్బారావు స్మారక నాటక కళోత్సవములు తృతీయ వార్షికోత్సవము 1959 జనవరి మూడవ వారంలో గొల్లపూడిలో జరుగుతాయి. పోటీ నాటికా నాటకములలో ఉత్తమ ప్రదర్శనము, ఉత్తమదర్శకుడికు ఉత్తమ నటీనటులకు పారితోషికాలు బహుమతులీయబడును. ఇదిగాక పరిషత్తు సంఘం ఏర్పాటుచేయు ప్రత్యేక నాటిక ప్రత్యేక ఏకపాత్రాభినయములకు గూడ ఉత్తమ ప్రదర్శనా బహుమానములు గలవు. నాటకములకు రు 10/-లు నాటికకు రు 5/-లు ప్రత్యేక నాటికకు రు 10/-లు ప్రత్యేక ఏకపాత్రాభినయమునకు రు 10/-లు ప్రవేశరుసుంతో దరఖాస్తులు కార్యదర్శికి 1958 డిసెంబరు 5వ తేదీలోగా పంపవలెను. నిబంధనలు దరఖాస్తు ఫారములు, యితర వివరములకు కార్యదర్శికి వ్రాయవలెను.

శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం

విజయవాడ, న

అధికారుల లోపాలకు కమీషనర్ బాధ్యుడా?

ఏలూరు పురపాలకుల చర్య: ఇంజనీర్ సంజాయిషీ

ఏలూరు, నవంబరు 18: ఈ నెల 8 వ తేదీ జరిగిన పురపాలక సంఘ సమావేశంలో, ఇంజనీరు వివరణయిచ్చి సంఘాధ్యక్షులు, యితర సభ్యులు అన్న నిందయాలపై, భారీ సమాధానం, సంఘం మంజూరు చేసిన రోడ్డు పనులు, అవి ఎంతవరకూ జరిగినదీ మొదలైన విషయాలను చర్చించేందుకు, నిన్న సాయంకాలం సంఘ సమావేశం జరిగింది. శ్రీ దామరాజు వెంకట్రావు అధ్యక్షతన సమావేశం జరిగింది.

శ్రీ వెంకట్రావు, గత సంవత్సరం పురపాలక సంఘంవారు రోడ్డు పనుల నిమిత్తం మంజూరు చేసిన రు 860,000 లోనూ, 824,000 ఖర్చు అయిందనీ, రు 84 వేలు యింకా ఖర్చు కావలసి ఉన్నదనీ అన్నారు. మంజూరు అయిన 175 పనులలో 145 పనులు పూర్తి అయినవనీ, పూర్తికాని 80 పనులలో 11 పనులు కంట్రాక్టర్లు అశ్రద్ధవలన అసంపూర్తిగా ఉండిపోయినవనీ, 19 పనుల విషయంలో రోడు చేయడం పూర్తియై, సన్న కంకర పరపరా చేయడం జరిగిందనీ, రోడ్డు చదును చేసే యంత్రం పురపాలక సంఘానికి లేకపోవడంవల్లనూ, అదుపుకు లభ్యం కావడంవల్లనూ, తాయవేయడం ఆగిపోయిందనీ తెలియపర్చారు. తమ శాఖ క్రింద రోడుపనులేకాక, యితర పనులు మొత్తం 7 లక్షల ఖరీదుకల పనులు జరిగినవని అన్నారు.

శ్రీ వెంకట్రావు యింజనీరు సమాధానం వివరించిన తరువాత, ముప్పదిరెండు వేల రూపాయిల కంకర వగైరా చాలా కాలమునుండి రోడమీద నిల్వఉండడం వల్ల వానిలో చాలాభాగం హరించిపోయినవని, తమకు ఫిర్యాదులు వచ్చినవనీ, అవి వున్నవో పోయినవో చూచి నష్టపరిహారం కట్టడం ఒక ఉపసంఘాన్ని నియమించాలనీ, వారు వెంటనే పూర్తికాని రోడ్లమీదను, కంట్రాక్టర్లు పనిపడలకున్న రోడ్లమీదను ఉన్న కంకర మొదలైనవని సరిగా ఉన్నదో లేదో వెంటనే పరిశీలించడమేనని అన్నారు.

చర్చ విపులంగా జరిగినతర్వాత కమీషనరు శ్రీ టి. కనులవిష్ణు మాట్లాడుతూ, చట్టంప్రకారం పురపాలక సంఘంలో పనిచేసే అధికార్లు, తాము కాస్తు చేసే పనులన్నింటికీ, చేయని పనులకీ, లోపాలకూ, అపరాధాలకూ కమీషనరు బాధ్యతయైనప్పటికీ, వారందరూ తమ తమ విధులను సక్రమంగా బాధ్యతతో నిర్వహించకపోతే, కమీషనరొక్కడే ఏమీ చేయలేడన్నారు. అన్నిపనులకూ ధనమే మూలంగనుక తాను ఆ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసికొని, బకాయిలన్నీ పనులు చేయిస్తున్నానని, ఈరోజు పురపాలక సంఘం ఖజానాలో 7 లక్షలు నిల్వ ఉండడం, సంఘ చరిత్రలో నే అపూర్వమైన విషయమని అన్నారు.

ఇంజనీరు శ్రీ వెంకటేశ్వరరావు మాటాడుతూ, తాను సంవత్సరమంతా కష్టించి పనిచేసి, దాని వివరాలు అన్నీ పురపాలక సంఘం వారి ఎదుట ఉంచినతరువు పనిచేయడంలేదని ఆరోపించడంలో న్యాయంలేదనీ, లోపాలుంటే సరిదిద్దుకోవడానికి ఎప్పుడూ సంసిద్ధులనని అన్నారు.

అధ్యక్షులు అధికారి కేశ్వరమీదా తమకు వ్యతిరేకాభిప్రాయం లేదనీ, పనులు సక్రమంగా జరగాలనీ, సంఘాధ్యక్షులుగా, సభ్యులుగా ప్రజల పట్ల తమ బాధ్యతలను నెరవేర్చడమే తమ ఆశయమనీ అన్నారు. సర్వశ్రీ రంభాలవెంకటప్పయ్య, అల్లూరి సర్వేశ్వరరావు, వరహారిపెట్టి సూర్యనారాయణ, భోగరాజు బుచ్చిరామయ్య, మోతే కృష్ణారావు సాముల్ హరిశ్చంద్రుడు మొదలైన వారు చర్చలో పాల్గొన్నారు.

అనంతరం శ్రీ సంగబూరి రామమోహనరావు, రంభా వెంకటప్పయ్య, సర్వేశ్వరరావు, మత్స్యాన్నపు హనుమంతరావు, వరహారిపెట్టి సూర్యనారాయణగార్లు ఉపసంఘంగా నియమిస్తూ తీర్మానించారు. (స్వ. వి.)

టాగోర్ రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవం

ముంబాయి, నవంబరు 17: రిక్రియేషన్ క్లబ్‌ల ఆటపాటల కార్యక్రమంతోపాటు కొంత సమాజసేవ కూడా చేయాలని శ్రీమతి తారాదరియాస్ అన్నారు.

శ్రీమతి దరియాస్ నిన్న సాయంత్రం మైలాపూర్ హిందూ క్లబ్‌లో క్లబ్ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించి క్లబ్ నిర్వహించుకున్న గ్రంథాలయ సేవను ప్రశంసించారు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ యం. అశ్వనీకుమార్ స్వాగతం చెప్పారు. శ్రీ ఎ. మాగర్ 1958 నివేదిక సమర్పించారు.

క్లబ్ నిర్వహించిన ఆటపోటీలలో నెగ్గినవారికి మేయరు బహుమతులను పంచిపెట్టినవారి. శ్రీ టి. ఆర్. శ్రీనివాసులు బందనము అర్పించారు. శ్రీమతి వి. రాణి, ఆమె బృందం లలిత సంగీతం వినిపించారు.

నెహ్రూ జన్మదినానికి తంతివార్తల ఖర్చు

బాలలనిధికి యిచ్చిఉంటే సార్థకం

న్యూఢిల్లీ, నవంబరు 18: తమ జన్మదినోత్సవ సందర్భంలో శుభాకాంక్షలు పంపటానికి అయిన తంతివార్తల ఖర్చును బాలలనిధికి యిచ్చిఉంటే ఎంతో సార్థకం అయ్యేదని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈ విధమైన తంతివార్తలు గుట్టలుగుట్టలుగా వచ్చాయని చెప్తూ, ఆటా పంపిన వారందరికీ పేరు పేరు నా కృతజ్ఞతలు తెలియజేయటానికి తమ కార్యాలయోద్యోగులకు సాధ్యం కాకపోవచ్చునని, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని అన్నారు.

ఇంతకుముందు పండితపంత్, పార్టీ తరపున శ్రీ నెహ్రూకు శుభాకాంక్షలు తెలిపారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత

డాక్టర్ సంపూర్ణానంద్ సూచన

లక్నో, నవంబరు 16: హిందీ మాతృభాషగా గలవారు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో చెలాయించే ప్రాంతీయ భాషలలో కనీసం ఒక్కటైనా వారికి తెలిసిఉండడం అవసరమని నిర్ణయించి సేవాభేదంలేదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ ఒక సూచన చేశారు. హిందీ సాహిత్య పరిషత్ సంఘం "భారతి" ప్రారంభోత్సవం చేస్తూ డా॥ సంపూర్ణానంద్ పైసూచన చేశారు. ఇటువంటి ఏర్పాటువల్ల హిందీ జాతీయ భాష అయినందుకు తమకు అవకాశాలు ఉండవని హిందీరాని ఇతర భాషలవారు పడుతున్న భయం కొంత తగ్గుతుందన్నారు. హిందీ మాతృభాషకాని, ఇతరభాషల వారికి అటువంటి భయం కలిగినందుకు, హిందీ మాతృభాషగా కలవారికి చాలావరకూ నెమ్మెన్నవలసి ఉన్నదనీ, పసిపిల్లల సంగతి అట్లాఉంచి— హిందీరాని వయోజనులందరూ హిందీ నేర్చుకోవాలని అంటూ, తాము మాత్రం ఇతర ప్రాంతీయ భాషలపట్ల శ్రద్ధ చూపించడం లేదనీ డాక్టరు సంపూర్ణానంద్ అన్నారు. భారతదేశంలో అనాదిగా అనేక భాషలూ, అనేక మతాలూ ఉంటూనే ఉన్నా వ్యవహార నిర్వహణకు దేశంఅంతటా ఫలితమణీయమైన భాషఒకటి ఉంటూనే వచ్చిందన్నారు. ఇతర ప్రాంతీయ భాషలకంటే హిందీ మెరుగైనదనే పోలిక దృష్టిని మానుకోకపోతే జాతీయ భాష హోదా దాసు హిందీ ఎన్నటికీ పొందజాలదని హెచ్చరిక చేశారు.

ముడిపత్తిపై ఎగుమతి సుంకం తగ్గింపు

బేలుకు 50 నుంచి 25 కు

న్యూఢిల్లీ, నవంబరు 16: కొన్ని రకాలముడిపత్తిమీద విధిస్తున్న ఎగుమతి సుంకాన్ని, బేలుకు 50 నుంచి 25 రూపాయలకు తగ్గించటానికి భారత ప్రభుత్వం నిశ్చయించిందని, వాణిజ్య పరిశ్రమలశాఖ నేడొక ప్రకటన చేసింది. ఈ ఉత్తరువు వెంటనే అమల్లోకివస్తుంది పత్తిరకాలు: బెంగాల్ దేశి, మధియా, కలాగిడీ, భోపాల్. సెంట్రల్ ఇండియా దేశి, సి. పి. 1,11 ఊమ్రా దేశి, యింకా యితర రకాలు 25/32 అంగుళాల నిడివివరకు యీ తగ్గింపు వర్తిస్తుంది. ఎగుమతికి యిదివరలో విడుదలచేసిన రెండున్నర లక్షల బేళ్ళ ముడిపత్తికాక, యీ సీజన్‌లో మరో రెండున్నర లక్షల బేళ్ళ ముడిపత్తినిపిడుదల చేయాలనికూడా ప్రభుత్వం నిర్ణయించింది.

జగ్గయ్యపేటలో దీపావళి దొమ్మీ

10 మంది అరెస్టు

జగ్గయ్యపేట, నవంబరు 16: దీపావళి పండుగ రాత్రి కొణదంచా కాళ్ళ సందర్భంలో రెండు పార్టీల వారికి తగాదా బయలుదేరి, అది మరుసాడు దొమ్మీగా పరిణమించింది.

ఇరు కక్షులవారు పోలీసులకు ఫిర్యాదు చేయగా డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ వచ్చి, విచారణ జరిపారు. అనంతరం సబ్ ఇన్‌స్పెక్టరు బుల్లిరాజు 10 మందిని అరెస్టు చేశారు.

ఇంకా కొందరిపై, పద్యనిషేధ చట్టంక్రింద అభియోగాలు దాఖలు చేశారు.

అఖిలభారత బాలభిక్షట సంఘం ఏర్పాటుచేసిన పందకర్ర ప్రణాళికగోష్ఠి, ఈ నెల 10 వ బ్రాడ్ కాస్టింగ్, సమాచారశాఖమంత్రి డా. బి. వి. కేస్కర్ ప్రారంభించారు. ఛటారి నవాజ్ అధ్యక్షత వహించారు. ఈ చిత్రంలో పడి చిత్రరచనున్నవారు ఛటారి నవాజ్.

ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖమంత్రి శ్రీ మహీనవాజ్, ఈ నెల 10 వ తేదీన కేంద్ర సమాచార యానిటుస్ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.



ఉయ్యూరు భూమి తనఖాబ్యాంకు పాలకవర్గం.

ఉయ్యూరు భూమి తనఖా బ్యాంకు పాలకవర్గం ఎన్నిక

ఉయ్యూరు, నవంబరు 14: గురజాడ శ్రీ రామలింగేశ్వరస్వామివారి ఆలయంలో ఉయ్యూరు సమాచార భూమితనఖా బ్యాంకు సహకార పరపతి సంఘ మేడల వెంకటేశ్వరరావు అధ్యక్షతన శనివారం జరిగింది. పాలకవర్గం ఎన్నుకున్నారు. శ్రీయుతులు కనక మేడల వెంకటేశ్వరరావు, జొన్నపాటి సత్యనారాయణ, చలసాని వెంకటకృష్ణయ్యగారు, గురుజాడ వరసింహారావు, సూర్యదేవర సుబ్బయ్య, తిన్నెలు లక్ష్మయ్య, కొడాలి కోటేశ్వరరావు, అడుసుమిల్లి తిరుమలరావు, కుర్రా జాగ భూషణం.

1957-58 వ పాలకవర్గ నివేదిక, 1958-59 బడ్జెటులకు తీర్మానాలు ఆమోదించిన పిమ్మట సభ్యులకు అల్పాహారవిందు జరిగింది. పాలకవర్గం తిరిగి శ్రీ చలసాని వెంకటకృష్ణయ్య చౌదరి అధ్యక్షతన సమావేశమై శ్రీ కనక మేడల వెంకటేశ్వరరావును అధ్యక్షులుగానూ, శ్రీ సూర్యదేవర సుబ్బయ్యను ఉపాధ్యక్షులుగనూ, శ్రీ గురుజాడ వరసింహారావును కోశాధికారిగానూ, యెన్నుకున్నారు.

స్త్రీ జనాభ్యుదయకేంద్రం వార్షికోత్సవం

చిత్తూరు, నవంబరు 14: జిలాకలెక్టరు శ్రీ బషీర్ అహమ్మద్ టాహిర్ అధ్యక్షతన నిన్న సాయంత్రం శ్రీమతి జనాభ్యుదయకేంద్ర ప్రథమ వార్షికోత్సవం జరిగినది.

ప్రార్థనానంతరం అధ్యక్షులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీమతుల సంక్షేమ పథకాలూ-ఉద్యోగినీ శ్రీమతి అనసూయాదేవి వార్షికనివేదిక చదివి సమర్పించారు.

తర్వాత, శ్రీయుతులు ఎస్. వి. సంగ్రామరాయపాత్రుడు, వి. రామస్వామిఅయ్యంగారు, ఎస్. వి. జగన్నాథం, మాట్లాడుతూ, కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రశంసించి, ఇటువంటి కేంద్రాలలో ముఖ్యంగా స్త్రీలుచేరి, చేతిపనులను నేర్చుకొంటే చాలా అభివృద్ధికి కాగలరని, సూచించారు.

అధ్యక్షులు ప్రసంగిస్తూ, కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధిపనులు, తయారైనవస్తువులు, మిక్కిలి తృప్తికరంగా నున్నవన్నారు.

శ్రీమతి అనసూయాదేవి వందనసమర్పించారు. బాలికల నృత్యప్రదర్శనంతో కార్యక్రమం ముగిసినది.

కర్నూల్-కడపకాల్వకు మార్చి 15 దాకా నీరు: మంత్రి హామీ

నందికొట్కూరు ఆస్పత్రి, హైస్కూలు ప్రభుత్వ స్వాధీనం

కర్నూలు, నవంబరు 15: నందికొట్కూరు ఉన్నత పాఠశాలను డిసెంబరునుంచి ప్రభుత్వం స్వాధీనపర్చుకొని అభివృద్ధి చేస్తుందనీ, ఆస్పత్రిని కూడా స్వాధీనం చేసుకుంటుందనీ కర్నూలు కడపకాల్వకు రెండవ పంట నిమిత్తం నీటిని మార్చి 15 వరకు సరఫరా చేసేందుకు ప్రభుత్వం ఆదేశిస్తుందనీ, మంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి నందికొట్కూరులో జరిగిన బహిరంగసభలో చెప్పారు. వదరరాజస్వామి ప్రాజెక్టును ద్వితీయ ప్రణాళిక పూర్తికాబోయే లోపల అజరాయత్యంగా సహా నిర్మించదలచరని కూడా పల్లడించారు.

శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అధ్యక్షతన వహించారు. తాలూకా కాంగ్రెసు, పంచాయతీబోర్డు వినతిపత్రాలు సమర్పించాయి. శ్రీ బ్రహ్మానందరెడ్డి మాటాడుతూ ప్రభుత్వం సాగిస్తున్న అనేక అభివృద్ధిపనులను సమీక్షించారు. ఆహార సమస్యను పార్టీ సమస్యగా పరిశీలించరాదని, అది ఒక జాతీయ సమస్య అని చెప్పారు. కమ్యూనిస్టుల గురించి ప్రస్తావిస్తూ అమాయక ప్రజలను మోసపుచ్చవద్దని కోరారు. ప్రభుత్వం పై ప్రతివాదికి విమర్శలు తగరన్నారు.

శ్రీయుతులు అయ్యలూరెడ్డి నందికంటి వెంకటసుబ్బయ్య, కమ్యూనిస్టుల గురించి విచారం వెలిబుచ్చారు. శ్రీ ఎస్. వి. లింగం అస్పృశ్యత గురించి మాట్లాడారు.

అమృతసర్‌లోని స్వర్ణాలయం అభివృద్ధి

అమృతసర్, నవంబరు 16: ఇక్కడి స్వర్ణాలయంలో అభివృద్ధి పనులకుగాను శిరోమణి గురుద్వార ప్రబంధక సంఘం 250 వేల రూపాయలు మంజూరు చేసింది. విద్యాసంస్థలకు సహాయం చేయుటానికీ, కొత్త గురుద్వారాలను మరమ్మతు చేయించటానికీ సిక్కుమతం గురించి పుస్తకాలు, కరపత్రాలు వగైరా ప్రచురించటానికీ మరో 250 వేల రూపాయలు మంజూరు చేశారు.

కాంగ్రెస్‌పార్టీ చర్చ

పార్లమెంటు సమావేశ కాలంలో ప్రతి గురువారం

న్యూఢిల్లీ, నవంబరు 16: పార్లమెంటు సమావేశాలు జరిగే సమయంలో యికనుంచి, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ, ప్రతి గురువారం సమావేశం అవుతుందని తెలుస్తున్నది.

పార్లమెంటు చర్చకు వచ్చే వివిధ సమస్యలనుయింకా ఎక్కువ సమర్థంగా వ్యవహరించాలంటే వారంవారం సమావేశాలు జరగాలని, యివాళ జరిగిన పార్టీ సమావేశంలో ఒక సభ్యుడు సూచించారు. ఈ సూచనను శ్రీ నెహ్రూ వెంటనే ఆమోదించారు.

ప్రస్తుతం, కాంగ్రెస్ పార్టీ, కొలకొక పార్టీ సర్వసభ్య సమావేశాన్ని జరుపుతున్నది.

అస్పృశ్యతా నివారణకు తీవ్రతర కృషి

న్యూఢిల్లీ, నవంబరు 16: అస్పృశ్యతానివారణ కృషిని తీవ్రతరం చేయటానికి హరిజనసేవక్ సంఘం కేంద్రమండలి తీర్మానించింది. ఇందుకు వెంటనే ఇంకా ఎక్కువగా ఇవ్వవలసిందని కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

ఆంధ్రలో హిందీ ప్రతిష్ఠాన్ విద్యాశాఖాధికారి

గుడివాడ, నవంబరు 16: గత మూడు సంవత్సరములనుండి ఆంధ్రప్రాంత హిందీ ప్రచార సభకు కార్యదర్శిగా పనిచేయుచున్న శ్రీ మల్లెల వెంకటేశ్వర్లును, "విశ్వవిద్యా ప్రతిష్ఠాన్"వారు, ఆంధ్రదేశమునకు విద్యాశాఖాధికారిగా నియమించారు. (స్వ. వి.)

పట్టణాల విస్తరణ: కార్మికుల ఆరోగ్యం

ఆసియాదేశాల ఆరోగ్య మహాసభలో సూచన

కలకత్తా, నవంబరు 15: భారీఎత్తున పట్టణాలు విస్తరించడం, అభివృద్ధి చెందడం వలన ఉత్పన్నమయ్యే పారిశ్రామిక, వైద్యవిషయిక సమస్యలను ఆసియాదేశాలు ముందుగా బాగా అర్థం చేసుకోవాలని లేకపోతే పారిశ్రామిక కార్మికుల ఆరోగ్యరక్షణవంటి సమస్యలను పరిష్కరించడం కష్టం కాగలదని కేంద్ర కార్మికశాఖ ఉపప్రధాన సలహాదారు శ్రీ యం. యస్. గుప్త నేటి పాయంత్రం రెండవ ఆసియా ఆరోగ్య విషయిక మహాసభ కు రాష్ట్రవిజ్ఞాన సమావేశంలో చెప్పారు.

భారతదేశం, జపాను, కమ్యూనిస్టు దేశాలలో 100 మంది ప్రతినిధులు ఈ సభలో పాల్గొంటున్నారు. బర్మా, సీలంక, వియత్నాం, తాయ్ లాండ్ పాల్గొనటంలేదు. పారిశ్రామిక ఆరోగ్య సమస్యల గురించి వారంరోజులపాటు వీరు చర్చిస్తారు. తమ పరిష్కారమార్గాలు సూచిస్తారు.

మహాసభకు పశ్చిమ బెంగాల్ ఆరోగ్యమంత్రి శ్రీ ఎ. బి. రాయ్ ప్రారంభించారు. శ్రీ జహాంగీర్ కాంట్రాక్టర్ స్వాగతమిచ్చారు. ప్రతినిధులు 22, 23 తేదీలలో జంషెడ్పూరు వెళ్ళి అక్కడ కార్మికుల సమస్యలు పరిశీలిస్తారు.

పారిశ్రామిక వైద్య విషయిక సంఘం పరిశ్రమల నిర్వహణ శిక్షణసంస్థ సహకారంతో ఈ మహాసభ ఏర్పాటు చేసింది.

ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ రాజకీయ మహాసభ

హైదరాబాదు, నవంబరు 15: ఆంధ్రప్రదేశ్ ప్రథమ క్రైస్తవ రాజకీయ మహాసభను వచ్చే నెల 21 వ తేదీన గుంటూరు జిల్లా వినుకొండ గ్రామంలో అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎస్. దేబర్ ప్రారంభిస్తారని ఈనాడు ఇక్కడ ప్రకటించారు.

ఈ మహాసభ ఈ నెల 22 వ తేదీన జరుగనున్నదని, శ్రీ దేబర్ రాబడానికిగల అవకాశాన్ని బట్టి ఇప్పుడే తుదిపర్చు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతలరంగారెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి మొదలైనవారు ఈ మహాసభకు హాజరవుతారు.

ప్రజలే అభివృద్ధి పనులు సాగించే ఉపాయాలు

తనుగొనవలసినదిగా శ్రీడే విజ్ఞప్తి

ముస్సూరీ, నవంబరు 16: ప్రభుత్వాలే చేతనంత తక్కువ ఖర్చులో, సాధ్యమైనంతవరకూ చిన్నపాటి రాపుడా, అభివృద్ధి పనులను జరిపే సాధ్యత అంతా గ్రామాలలోని ప్రజల ప్రతినిధులకు ఒప్పజెప్పే ఉపాయాలను కనుగొనవలసినదిగా కేంద్ర ప్రభుత్వ సమాజాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే విజ్ఞప్తి చేశారు.

సమాజాభివృద్ధిపరిశోధనలూ, పరిశీలనలో కేంద్ర శిక్షణాసంస్థలో శిక్షణ పొందుతున్న అధ్యయనులనూ ఉద్దేశించి కేంద్రమంత్రి శ్రీ డే పై విజ్ఞప్తిచేశారు. ఇంకా ఇట్లా అన్నారు: "గ్రామాలలో గ్రామపంచాయితీలూ, సహకార సంఘాలూ, పాఠశాలలూ అనుసరించగల అభివృద్ధిపనులను ప్రభుత్వం అనుసరపరాదని ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశాలలో జాతీయాభివృద్ధిమండలి అభివృద్ధిశాఖల కమీషనర్లూ, సాంకేతిక పరిపాలన కేంద్రమండలి సభ్యులూ నిర్ణయించడం జరిగింది. గ్రామాల అభ్యున్నతిలో ఆ మూడు సంస్థలూ సమగ్రమైన పాత్రను సక్రమంగా నిర్వహించగలిగేటట్లు వాటిని ప్రభుత్వం అభివృద్ధి పర్చుతుంది."

"సమాజాభివృద్ధికి ముందు, పైన వివరించిన పని జరపడం అత్యవసరం. సాంకేతికాది వ్యవహారాలలో పైన వివరించిన సంస్థలకూ ప్రభుత్వ సంస్థలకూ పోటీ రావలసిన అవసరమేమీ లేదు."

"ప్రజల ప్రతినిధులు పొరపాటు చేసినా లాగల ప్రమాదమేమీ లేదు - అయినా - ఈ ప్రయోగాన్ని అమలు జరిపి చూడవలసినదే - ప్రయోగం సఫలం కావటం ముఖ్యం."

అంతకుముందు ఈ సంస్థ ఎటువంటిదో శ్రీ డే వివరించి, దేశమంతటా అమలుజరుగుతున్న అభివృద్ధి పనుల లోని అనుభవాలను క్రోడీకరించి, సమీకరించి సద్వినియోగం చేయడం, ఉపయోగకరమైన అనుభవాలను పరిశీలించి పరిగణించడం ఈ సంస్థ కర్తవ్యమన్నారు. అధికారుల అనుభవాలూ, అనధికారుల అనుభవాలూ ఈ సంస్థ సమన్వయం సంతరిస్తుందన్నారు.

బాలల ఉత్సవం సంగతిని ప్రస్తావించి, సమాజాభివృద్ధి కార్యక్రమాలు అమలుజరుగుతున్న ప్రాంతాలలో ప్రభుత్వ సహాయంకోసం ఎదురుచూడకుండా, ప్రజలు విరాళాలు ఇస్తున్నారనీ, దీనినిబట్టి పిలల సంక్షేమంపట్ల సమాజంలోని వ్యక్తులందరూ తమ బాధ్యతను అవగాహనచేసుకున్నారని విశదమవుతోందనీ శ్రీ డే వివరించారు. ప్రజాస్వామిక పద్ధతులలో నిలనిల్లే సమాజంలోమాత్రమే నిజమైన అభివృద్ధి ఉంటుందన్నారు. ఇరుగు పొరుగులోని దేశాలలో ఒకదాని తర్వాత మరొకదానిలో సైనిక పరిపాలన ఏర్పడిన సంగతులను ప్రస్తావించి, ప్రజలలో రాజకీయ చైతన్యం కలిగించి రాజకీయ అభివృద్ధి ప్రణాళికలను తయారుచేయడంలోనూ, అమలు జరపడం లోనూ ప్రజలకు సంబంధం కలిగించడం ద్వారా మాత్రమే, అటువంటి

వీరకంసీ జ్యూయలర్స్
(ఫ్యూర్-కండిషన్డ్)
నవాబ్‌రోడ్ ముదాపురం

ప్రజల గిరాకీ తీర్చడానికి ఇప్పుడు ప్రవేశపెట్టుచున్నాము

REGISTERED
TRADE MARK

లక్ష్మీ బ్రాండ్
జామా ఆయిల్
4 ఔన్సుల సీసాలలో
లాభకరమైన ధర
తలనొప్పి, దగ్గు, జలుబు మున్నగువాటికి
1910 నుంచి ప్రఖ్యాతిగాంచిన సిద్ధౌషధము
అన్ని చోట్ల దొరుకుతుంది
తయారీదారులు
అమర్‌చంద్ శోభాచంద్
95, సైదాపేట్ వాయక్కన్ పేట్
పోస్టు బాక్సు 518, మద్రాసు-3.



మీ కారుమీద దయతలచండి

ఇంకొకటి కొన్ని నెలలవరకు మీకు లభించకపోవచ్చు

జ్ఞాపకం ఉంచుకొనండి. మీ కారు ఒకసారి ప్రమాదంలో దిక్కుతున్నదంటే, అది మీకు తిరిగి వచ్చేందుకు కొన్ని వారాలు పట్టుతుంది. మీకు ఇబ్బంది కలుగుతుంది. మీ మామూలు పని కారుమారవుతుంది. దుర్లభంగా ఉన్న ఈ రోజుల్లో మీ కారుమీద దయతలచి అది పనిచేస్తుండేటట్టు చూడండి. భద్రంగా డ్రైవింగ్ చేయడంవల్లనూ, జాగ్రత్తగా కాపాడుతుండడంవల్లనూ. కొత్త కార్లు మరల ధారాళంగా లభించేవరకు, మీ కారుచేత పనిచేయిస్తుండవచ్చును.

ప్రకటించినది:
మద్రాస్ మోటార్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
(టి.వి.ఎస్. యూనిట్) మద్రాసు

గంటల పంచాంగం

నిజంబాను సం॥ కార్తిక శు॥ అష్టమి 1958 సం॥ నవంబరు 18 మంగళవారం సం॥ అష్టమి 28-5 ఘటిక 19-21 నక్షత్రం రా 8-11 ల 4-55 క.

సం॥ నవమి నవంబరు 19 బుధవారం సం॥ నవమి 24-48 నక్షత్రం 21-28 వ్యాం రా 4-35 ల.

ఆంధ్రపత్రిక

ఒక్క రేయని యొకరించిక
నకరం బుప్రియము తన మనంబుక గగు.దా
కొంటిన నని నీయనునిని
కళాయనము నకనురక; నకనుల కెల్లన్
(మహాభారతము)

నిజంబాను సం॥ కార్తిక శు॥ అష్టమి

మంగళవారం

ప్రభుత్వ బాధ్యత

విజయవాడ-బందరు, విజయవాడ-గుంటూరు బస్సు మార్గాలను రాష్ట్రప్రభుత్వం జాతీయం చేసి బాదాపు ఏడున్నర మాసాలైంది. ఈ ఏడున్నర మాసాల నుంచీ ఆ మార్గాలలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా నిర్వహణ సంస్థకు చెందిన బస్సులే నడుస్తున్నాయి. బస్సుమార్గాల జాతీయీకరణంతో ఉత్పన్న అమలులోకి వచ్చిన తేదీతో (1958, ఏప్రిల్, 1) ఈ మార్గాలలో ప్రైవేట్ వ్యక్తులకున్న బస్సు రవాణా అనుమతులన్నీ రద్దయిపోవడం జరిగింది. ప్రయాణికులు కొత్త పరిస్థితులకు అలవాటు పడ్డారు. రోడ్డురవాణా సంస్థ ఈ రెండుమార్గాలలో నడుపుతున్న బస్సులన్నిటినీ రేపు 20-వ తేదీ నుంచీ నిలిపివేయబోతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి ప్రకటించారు. సుప్రీంకోర్టు నవంబరు 5-వ తేదీన ఇచ్చిన తీర్పు ఫలితంగానే రాష్ట్రప్రభుత్వం ఈ నిర్ణయానికి రావలసి వచ్చింది.

బస్సుమార్గాల జాతీయీకరణానికి జరిగిన ఏర్పాటులోకొన్ని ముఖ్యమైన లోపాలు వున్నవనీ, అందుచేత ఆ ఏర్పాటు చెల్లదనీ సుప్రీంకోర్టు తీర్పు స్పష్టపరిచింది. దేశంలోని అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును రాష్ట్రప్రభుత్వం పూర్తిగా గౌరవించ దలచిందనీ, సుప్రీంకోర్టు వ్యక్తపరిచిన లోపాలను పూర్తిగా సరిదిద్దుతామనీ ఉద్దేశం ప్రభుత్వానికి లేదనీ ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రప్రభుత్వం చేసిన ఈ నిర్ణయం అభినందించ దగినదే. అయితే, ఒక విషయం. బస్సుమార్గాల జాతీయీకరణకు ఉపక్రమించక ముందే రాష్ట్రప్రభుత్వం పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, లోపరహితమైన ఏర్పాటు చేసివుంటే బాగుండేది. కాని అలా జరగి వుంటలేదని ప్రస్తుత పరిస్థితులవల్ల రుజువవుతున్నది. ఒకసారి ఒక నిర్ణయానికి వచ్చి కొంత కార్యాచరణకు ఉపక్రమించిన తర్వాత తిరిగి ఆ నిర్ణయాన్ని రద్దుచేసుకోవడమన్నది ఏ సంస్థ ప్రతిష్ఠకైనా దెబ్బ నన్న విషయం మరువకూడదు.

సుప్రీంకోర్టు తీర్పు వ్యాప్తిలో ఈ రెండు మార్గాలలో లోపడ వ్యాపారస్థులు పొందివున్న అనుమతులు ఇక చెల్లుతాయి. నవంబరు 20-వ తేదీ నుంచిగాని, అంతకుముందే గాని బారు యథాప్రకారం తమ తమ బస్సులను నడుపుకోవచ్చునని ముఖ్యమంత్రి ప్రకటన తెలియజేస్తున్నది. ఇది వరకే జరుపుకున్న ఏర్పాట్ల ప్రకారం ప్రైవేట్ యజమానులు తమ బస్సులను ఇతర మార్గాలకు మరలించి వుండవచ్చు. వీమాత్రం వ్యవధి ఇవ్వకుండా మామూలుగా బస్సులు నడుపుకోవచ్చునంటే, అది యజమానులకు ఎంతవరకు సాధ్యపడే విషయమో ప్రభుత్వం ఆలోచించినట్లుకనుపించదు. ప్రైవేట్ బస్సులు నడిచినా నడవకపోయినా, రోడ్డు రవాణా సంస్థ బస్సులు మాత్రం 20-వ తేదీ నుంచి నడవవన్నది మాత్రం ఖాయమని తెలుస్తున్నది. కృష్ణపై లెగ్యులేటర్ వంతెన ఏర్పడిన తర్వాతగుంటూరు విజయవాడ మధ్య ప్రయాణికులు రైళ్లకంటే బస్సులనే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఏబస్సులూ నడవకపోతే ప్రజలు విపరీతంగా ఇబ్బంది పడవలసి వచ్చేమాట నిజం. ప్రయాణికులకు ఏమాత్రం అసౌకర్యం కలుగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. కాబట్టి, ప్రైవేట్ బస్సులు తిరిగి నడవడం ప్రారంభించే వరకైనా రోడ్డు రవాణా సంస్థ బస్సులు విధిగా నడిచేట్టు చూడాలి.

పొదుపు ఉద్యమం

ఋణసేకరణలాంటి దే పొదుపు ఉద్యమం. ఋణసేకరణలో ప్రభుత్వంపట్ల భాగ్యవంతులకుగల అభిమానం, పొదుపు ఉద్యమంలో ప్రభుత్వంపట్ల సామాన్య ప్రజానీకానికుగల అభిమానం వ్యక్తమవుతాయి. మన దేశంలో పరిస్థితి అది.

అధికనోట్ల చలామణీని అదుపులో పెట్టడానికి ఈ రెండు పద్ధతులూ ముఖ్యమైనవే. వాటి ఫలితంగా ధరలనుకూడా అదుపులో ఉంచే అవకాశం ఏర్పడుతుంది. కానీ మన దేశంలో ధరల అదుపు సిద్ధించడంలేదు. శ్రీఘ్రగతిని అభివృద్ధి చెందడానికి చేస్తున్న నిర్మాణ కార్యకలాపం మూలాన ధరలు దిగడంలేదని అంటారు. కాని అదువు తప్పడం ఆశ్చర్యకర విషయం. అదుపు తప్పిన ధరలు జాతిభాగ్యోదయానికి అవసరమైన పంచవర్ష ప్రణాళికనే వడిదుడుకులకు పాల్పడ చేస్తున్నవి.

అదుపులో లేని ధరలవల్ల ఆర్థికంగా ఎవ్వరికీ స్థిమితం ఉండదు. ఈ పరిస్థితులలో పొదుపు ఉద్యమాన్ని అభిమానించాలనే ఆకాంక్ష ఐచ్ఛికంగా కలగదు.

ఇప్పటివరకు పొదుపు ఉద్యమానికి మన జిల్లాటూళ్లలోని సామాన్య ప్రజానీకంనుంచే ఎక్కువ సహాయం లభిస్తున్నది. ఉద్యోగులు వెల్లితమ పలుకుబడి ఉపయోగించి వసూళ్లు చేస్తున్నారు. నిజం చెప్పాలంటే పొదుపుచేయడం, ఇప్పటి వరకూ 'ఐచ్ఛిక సహకారం'గా పరిణమించలేదు. ఐచ్ఛిక సహకారం పొందగలిగేటంత స్థిమిత పరిస్థితులు ఏర్పడలేదు. ప్రజలు ప్రభుత్వంపద్ద ధనం దాచుకొనడంద్వారా ప్రభుత్వానికే కాక, తమకు తాము సహాయం చేసుకొనవలసినదే. కాని పొదుపు ఉద్యమం స్వయంగా సాగడానికి ప్రభుత్వం ఎంతవరకు సహాయపడుతున్నదో కూడా పరిశీలించాలి.

అవసర వస్తువుల ధరలు ఒక సెలలో వున్నట్లు మరో సెలలో వుండడం లేదు. రోజు రోజుకూ మారిపోతున్నాయి. ప్రభుత్వం మూలాన కలిగే బాధలు విచిత్రంగా ఉంటాయి. ఉదాహరణకు, ఇటీవల 'పిల్లలఆహారం' ఖరీదులు పెరిగాయి - అసలు సరుకే లభించడం గగనమయింది. చాలామంది పిల్లలు, పిల్లలతిలిదండ్రులు బాధపడ్డారు. విపరీతమైన ధరలకు బాటిని కొనవలసివచ్చింది.

ఇటువంటి స్థితిలో ఐచ్ఛికంగా పొదుపు ఉద్యమానికి ప్రజలు విరివిగా తోడ్పడడం సులభంగా జరిగేపనికాదు. ఇక నిర్బంధంగా పొదుపు చేయించడంవల్ల కలిగే ఫలితాలు కూడా సందేహాస్పదమైనవే.

పొదుపు ఉద్యమం ప్రజల అభిమానాన్ని ఇంకా విరివిగా చూరగొనాలంటే, శాఖోపశాఖలుగా విస్తరించిపోతున్న తమ పరిపాలనా యంత్రాంగంలో ప్రభుత్వం పొదుపరితనం చూపించాలి.

శిశుసంక్షేమ కృషి

స్వరాజ్య సిద్ధి కాక పూర్వం ప్రాంతాలలో ప్రతి గ్రామానికీ వెళ్ళినా పాఠశాలలను నిర్మిస్తూ ఉండడమో పిల్లలకోసం ఉద్యానవనాలు నెలకొల్పుతూ ఉండడమో, లేక స్థానిక సమాజ కేంద్రంలో పిల్లలకు ఉచితంగా పాలు పంచిపెట్టడమో లేకా ఇలాంటివే మరో దృశ్యమో కన్పిస్తుంది. పిల్లల సంరక్షణపోషణ విషయంలో సమాజం నానాటికీ ఎక్కువగా శ్రద్ధ వహిస్తోందనడానికి ఇవి నిదర్శనాలు.

అయితే సమాజం ఈ విషయాలలో కల్పించుకోవడం అనేది తొలుతగా ప్రాథమికంగా పూర్వం తల్లిదండ్రులే ఓపినంత మేరకు ఈ బాధ్యతను వహించవలసి వచ్చేది. ఈ 10 ఏళ్లలో ఇండియాలో అనేక మహిళా సంఘాలు సంస్థలు నెలకొన్నాయి. ఈ సంస్థలు శిశు సంక్షేమాన్ని తమ కార్యక్రమాల్లో ప్రధానాంశంగా పరిగణిస్తున్నాయి. మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైనప్పుడే, ప్రభుత్వం దేశంలో ఇతోధికంగా శిశు సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి పూనుకున్నది. దేశంలో శిశు సంక్షేమ కార్యక్రమాలను రూపొందించి నిర్వహించడానికి ఒక కేంద్రవ్యవస్థ అవసరమని త్వరలోనే స్పష్టమైంది.

ఈ కారణంచేత 1953 లో భారతీయ శిశు సంక్షేమ మండలి అనే జాతీయ సంస్థను ఒక జాతీయ స్థాయిలో నెలకొల్పారు. ఇది ఆరేళ్లలో పెరిగి పెద్దదై శిశు సంక్షేమ కార్యక్రమానికి పట్టుగొమ్మగా రూపొందింది. శిశు సంక్షేమానికి సంబంధించిన అన్ని రంగాలలోను తమండలి ఈనాడు ప్రముఖ పాత్ర వహిస్తోంది.

స్వచ్ఛంద సంస్థలకు సహాయం

శిశు సంక్షేమ కార్యక్రమాలను నేటికి దేశంలో ఉన్న వేలాది స్వచ్ఛంద సంస్థలే నిర్వహిస్తున్నాయి. అయితే భారతీయ శిశు సంక్షేమ మండలి ఈ స్వచ్ఛంద సంస్థలు పనిచేయడానికి అనువైన వాతావరణాన్ని కల్పించి, వాటికి ఆర్థికంగాను, సాంకేతికంగాను, తోడ్పడుతూ, వాటి పథకాలను పంచవర్ష ప్రణాళికలోని పథకాలకు సమన్వయ పరుస్తూ శిశు సంక్షేమానికి సర్వవిధాలా దోహదం చేస్తూ ఉంటుంది.

బాలల ఉత్సవాలు, శిశు సంక్షేమ కార్యక్రమ నిపుణుల సమావేశాలు, బాలల కళా ప్రదర్శనలు మొదలైనవి ఏర్పాటుచేయటం ద్వారా, ప్రజలలో చైతన్యం కల్పించి, శిశు సంక్షేమోద్యమ నిర్వహణలో వారి సహాయ సహకారాలను సమీకరించడానికి కూడా మండలి కృషి చేస్తున్నది.

శిశు సంక్షేమోద్యమానికి కావలసిన వివరాలను సేకరించేనిమిత్తం 1954 లో న్యూఢిల్లీలో భారతీయ శిశు సంక్షేమ మండలి ప్రధాన కార్యాలయంలో బాలల సమాచారసంస్థ ఒకటి ఏర్పాటు చేశారు. దేశంలోఉన్న శిశు సంక్షేమ సౌకర్యాలకు సంబంధించిన వివరాల సంపుటి సౌకర్యానికి తియారు చేయడానికి ఈ సమాచారసంస్థ పూనుకున్నది. శిశు సంక్షేమానికి సంబంధించిన వివిధ పథకాలను భాషాలను యీ సమాచార సంస్థ సేకరించి, కావలసినవారికి అందజేస్తూ ఉంటుంది.

శిశువుల ఆరోగ్యం, విద్య

ఎదుగుతున్న పిల్లలకు ఎన్నో సౌకర్యాలూ, అభివృద్ధికి అవకాశాలనూ కల్పించవలసి ఉంటుంది. ఏ దేశంలోనైనా శిశు సంక్షేమోద్యమంలో ప్రధానాంశం శిశువుల ఆరోగ్య సంరక్షణమే. ఇతర దేశాలలోకంటే మనదేశంలో శిశువుల మరణాలసంఖ్య చాలా ఎక్కువ. చలిజ్వరం, మశూచికం మొదలైన వ్యాధుల నివారణ, పారిశుద్ధ్య సౌకర్యాల కల్పన ఇత్యాది కార్యక్రమాల నిర్వహణతోపాటు దేశంలోని గ్రామసీమలలో శిశుసంక్షేమ కేంద్రాలు విరివిగా ఏర్పాటు చేయబడుతున్నాయి.

శిశువులకు సంపూర్ణమైన ఆహారం సమకూర్చడం, విటి దగ్గర కార్యాలు కల్పించడం మొదలైన పనులనుకూడా ఈ కేంద్రాలు నిర్వహిస్తున్నాయి. ఈ కేంద్రాలు పిల్లలకు ఉచితంగా పాలు పంచిపెడుతున్నాయి. ఉద్యానవనాలు నెలకొల్పుతున్నాయి. క్రీడలు, ప్రదర్శనలు, విహారయాత్రలు ఏర్పాటు చేస్తున్నాయి. సుశిక్షితులు పుప్పుడు పిడి పిల్లలకు ఉచితంగా భోజనం పెడుతున్నాయి.

శిశు సంక్షేమం ద్వ్యర్థం లో ఆరోగ్యం తర్వాత ముఖ్యమైన అంశ విద్య. తలిదండ్రులకు అట్టే ఖర్చు లేకుండా పిల్లలకు సరియైన విద్య చెప్పించడం ఎలాగు అన్నది దేశాన్ని ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య. కృతీయ ప్రణాళిక అంత ముగ్యులోగా 6-11 ఏళ్ళ మధ్య వయస్సు ఉన్న బాలబాలికలందరికీ ఉచిత ప్రాథమిక విద్యా సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వం పూనుకున్నది. గ్రామీణ ప్రాంతాలలో విద్యాబోధనా ప్రమాణాలను పెంచడానికి కృషి జరుగుతోంది. సమాజ వికాస ప్రాంతాలలోనే అనేక పాఠశాలలను బేసిక్ పాఠశాలలుగా మార్చడం జరిగింది. బాల భవనాలను ఏర్పాటు చేయడం అన్నది మరొక ముఖ్యమైన కృషి. ఈ బాల భవనాలలో విద్యతో పాటు వినోదంకూడా సమకూర్చబడుతుంది. ఇక్కడ ఆధునిక దృశ్య శ్రవ్య విధానాలద్వారాకూడా విద్య నేర్పబడుతుంది. పాంఖాలు రాష్ట్రంలో అప్పుడే ఇటువంటి సంస్థలు రెండు ఏర్పాటు అయాయి ఈ సంవత్సరాంతంలోగా ఢిల్లీలో శిశు బాల భవనాన్ని ఏర్పాటు చేస్తారు.

పిటికి తోడు బాలచిత్రాలను ఉత్పత్తిచేసే బాలల సమితి బాలచిత్ర సంఘం బాలల చిత్రప్రదర్శనశాలయాలు, కళాక్షేత్రాలకు ఏర్పాటుచేసే అంతర్జాతీయ శిశుశాల ప్రదర్శనలు మొదలైనవి ఉన్నాయి.

కొన్ని రాష్ట్రాలు బాలల సంక్షేమానికి సంబంధించి ప్రత్యేక శాసనాలు చేశాయి. బాల పేరస్థులను పక్కదిద్ది సరియైన మార్గంలో పెట్టడానికీ, అనాథులు సంరక్షణకు ఈ చట్టాలు అవకాశం కల్పిస్తున్నాయి. బాల పేరస్థులు, అనాథ శిశువుల సమస్యలను పరిష్కరించడానికి దేశంఅంతటా అనేక అధికార అనధికార సంస్థలు అవతరిస్తున్నాయి. భారతీయ శిశు సంక్షేమ మండలి ఈ సంస్థలలో కొన్ని వాటికి సహాయం చేస్తోంది.

మూల సూత్రాలు

దేశంలో శిశు సంక్షేమోద్యమం రెండు మూల సూత్రాలను అనుసరించి నిర్వహించబడుతోంది. ఒకటి, శిశు సంక్షేమం దయాధర్మాలపై ఆధారపడి నిర్వహించే ఉద్యమం కాదు; ఈ ఉద్యమం నిర్వహణ మన విధి. రెండు, బాలలు సక్రమమైన మార్గాలలో పెరిగి పెద్దవారై సత్పౌరులుగా తయారవాలి. దేశంలో ఇందుకు నిరంతరాయంగా దోహదం చేసే శాశ్వతమైన సంస్థలను ఏర్పాటు చెయ్యాలి. సాగరికుల మనుషులే ప్రజలు తమ బాలలపట్ల ఈ కనీస బాధ్యతలను నిర్వహించవలసి ఉంది.

మన ప్రధానమంత్రి అన్నట్లు, "జాతీయాభివృద్ధి పథకాలను రూపొందించడంలో మానవతను విస్మరించకూడదు. ఫ్యాక్టరీలు యంత్రాలూ ఉండవలసిందే. కాని మానవులు వీటి అన్నింటికంటే ప్రధానం. పెద్దలయోగక్షేమాలకంటే బాలల యోగక్షేమాల సంగతే ఎక్కువగా పట్టించుకోవాలి. మన ప్రణాళికలలో శిశు సంక్షేమానికి అత్యధిక ప్రాముఖ్యం యివ్వాలి." శిశు సంక్షేమోద్యమం పట్ల మన ప్రధాన మంత్రి ఎంత శ్రద్ధాసక్తులు వహిస్తున్నదీ విదితమే.

తెలుగు రూపక సమాలోచన

హైదరాబాదు, నవంబరు 17: ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్ట్సు, వాణిజ్య కళాశాలవారు నిర్వహిస్తున్న తెలుగు రూపక సమాలోచన సందర్భమున 19 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2-30 లకు శ్రీ యస్. గోపాలకృష్ణమూర్తి "చిలకమర్తి లక్ష్మీ నరసింహంగారి రూపకాలు" గూర్చి ఉపన్యసిస్తారు. పద్మశ్రీ స్థానం నరసింహారావు అధ్యక్షతన వహిస్తారు.

21 వ తేదీన ఆచార్య శ్రీ కుర్రగంటి సీతారామయ్య అధ్యక్షతన జరిగే సభలో శ్రీ కె. ఆదం 'కోలాచలం శ్రీనివాసరావు రూపకాలు' గూర్చి ఉపన్యసిస్తారు.

తాళ్లదేవులో మహిళాసంఘం

తాళ్లదేవు, నవంబరు 16: అభివృద్ధి కేంద్రం అధ్యక్షురాల ఈ గ్రామంలో ఏర్పాటైనయువజనసంఘానికీ, మహిళా మండలికీ జిల్లా ప్రణాళికా శాఖాధికారి ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు.

సభకు అభివృద్ధికేంద్రం అధికారి శ్రీ జి. సత్యనారాయణమూర్తి, శ్రీ యం తులసి ఎ. నరసింహమూర్తి, భాస్కరరావు, శ్రీమతి టి. గాయత్రి మొదలైనవారు హాజరయ్యారు.

వాతావరణం

మద్రాసు, నవంబరు 17: హైదరాబాదులో అత్యల్పోష్ణం 12 సెంటిగ్రేడు డిగ్రీలు నమోదు అయింది. రేపు సాయంత్రంలోగా రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాలలో వర్షంగాని, జల్లులుగాని పడవచ్చును.

కామరూన్స్ స్వాతంత్ర్యం

ప్రధాని నెహ్రూకు పాండీచే నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, నవంబరు 16: "కామరూన్స్ ప్రజల సమాఖ్య" ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్నెస్ పాండీ ఈ మధ్య ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొని, కామరూన్స్ తిరిగి ఏకం కావాలని స్వతంత్రం కావాలని కోరుతూ ఒక నివేదిక సమర్పించారు. ఈ సమాఖ్య కామరూన్స్‌లో కెల్లా పెద్ద రాజకీయ పక్షమని చెబుతున్నారు.

కామరూన్స్ ఆఫ్రికాలో ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికారం క్రింద ఉన్న ప్రాంతం. ఈ భాగం రెండుగా చీలి ఉన్నది. ఒక భాగం బ్రిటిష్ ప్రభుత్వం పాలనక్రిందను, రెండవ భాగం ఫ్రెంచి పాలనలోను ఉన్నవి. కామరూన్స్‌లో అయిదింట వాటాగుమంతుల ప్రాంతం ఫ్రెంచి పాలనలో ఉన్నది. ఒకవంతు మాత్రమే బ్రిటన్ పాలనక్రింద ఉన్నది.

కామరూన్స్ ఉభయ ప్రాంతాలలోను రాజకీయ పక్షాలను నిషేధించినట్లు శ్రీ పాండీ చెప్పారు. కామరూన్స్ సమాఖ్య అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు (శ్రీ పాండీ), మరికొందరు కార్యవర్గ సభ్యులు కెయిరోలో ఉండి పని చేస్తున్నారు.

కామరూన్స్ విస్తీర్ణం 5,25,000 చతురపు మైళ్ళు. జనసంఖ్య దాదాపు 60 లక్షలు. జర్మనీ పరిపాలనకింద నడవడానికి ముందు కామరూన్స్ స్వతంత్రదేశంగా ఉండేది.

శ్రీ పాండీ ఇలా చెప్పారు: "కామరూన్స్ ఉభయప్రాంతాలను తిరిగి ఏకం చేయాలన్నదే ప్రజల ప్రధానమైన కోరిక. విజ్ఞాలకు సేవలన్నీ మా దేశంనుంచి వైదొలగాలని, స్వాతంత్ర్యం విషయంలో సమితి యాజమాన్యాన జనవాక్య నిర్ణయానికి ఏర్పాటుచేయాలని మేము కోరుతున్నాము. జనవాక్య నిర్ణయానికి ముందునాటే ప్రజలకు, రాజకీయపక్షాలకు సంపూర్ణమైన స్వేచ్ఛస్వాతంత్ర్యం దక్కేటట్లు చేయవలసిఉన్నది.

"కామరూన్స్ 1947 వరకు జర్మనీ వలసగా ఉండేది. తరువాత బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు మా ప్రాంతాన్ని పంచుకొని పాలించడం ప్రారంభించినవి.

గెరిలాయుద్ధం

"ఫ్రాన్స్ విధానం మూలంగా మా ప్రజలు స్వాతంత్ర్యం సమకూర్చుకొనడానికి నిర్బంధంగా హింసాత్మకమైన గెరిల్లా పోరాటం ప్రారంభించవలసి వచ్చినది. మా దేశంలో 84,000 మంది ఫ్రెంచి సైనికులు ఉన్నారు. 60 వేల మంది ప్రజలకు పైగా కొరాగారాలలోను, నిర్బంధ శిబిరాలలోను ఉన్నారు. ఫ్రెంచి అధికారులు క్రిందటి సెప్టెంబరులో మార్కెట్‌లో బహిరంగంగా 10 మంది దేశభక్తులను ఉరితీశారు."

కామరూన్స్ స్వాతంత్ర్యోద్యమాన్ని బలపరిచిందుకు ప్రధాని శ్రీ నెహ్రూకు కృతజ్ఞత తెలియపరచినట్లు శ్రీ పాండే చెప్పారు.

బ్రిటిష్, ఫ్రెంచి అధికారులు కామరూన్స్ కృత్యాలుగురించి భారతీయులకు తెలియపరచడానికి ఈ దేశంలో ఒక కార్యాలయం నెలకొల్పడానికి తమ పక్షం సంకల్పించినట్లు శ్రీ పాండీ చెప్పారు. ఫ్రెంచివారు కామరూన్స్‌లోకూడా ఆల్జీరియాలోవలెనే హింసాకాండ జరుపుతున్నారని ఆయన అన్నారు.

రష్యాతో భారతదేశ వ్యాపారం

మాస్కోలో కొత్త ఒప్పందంపై సంతకాలు

మాస్కో, నవంబరు 16: భారతదేశం, ఈ సోవియట్ రష్యాలు నేడు ఒక కొత్త వాణిజ్య సమాధానాన్ని వ్రాసుకున్నాయి. ఇది 5 సంవత్సరాల పాటు అమలులో వుంటుంది.

దీన్నిబట్టి, ఈ రెండు దేశాలు సమానస్థాయిలో వ్యాపారాన్ని సాగిస్తాయి. రెండుదేశాలకు లాభదాయకంగా వుండేపద్ధతిలో ఈ వ్యాపారం సాగుతుంది. ఎంత ఎక్కువ వ్యాపారం కొనసాగించడం సాధ్యమో, అంత ఎక్కువగాను, ఈ వ్యాపారాన్ని, కొనసాగించుకుంటాయి.

ఈ రెండుదేశాలు, వ్యాపారపు లావాదేవీలను తేల్చుకోడానికి ప్రత్యేకమైన క్లియరింగుపద్ధతిని ఏర్పాటు చేసుకోవాలనికూడా ఇందులో ప్రణాళికలు వున్నాయి. దీన్నిబట్టి, బిల్లులు కూడా యాంత్రికపద్ధతిలో సాగుతాయి. పౌండు స్టెర్లింగుతోగాని, మరో ద్రవ్యంతోగాని, నిమిత్తంలేకుండా, పని జరిగిపోతుంది.

రష్యా భారతదేశాలమధ్య పరిణతి చెందిన వ్యాపారం కొనసాగడానికి వీలుగా ఈ ఏర్పాటన్నీ జరుగుతున్నట్లు, టాస్ వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

ఈ ఒప్పందాన్ని అనుసరించి భారతదేశానికి రష్యా ఈ క్రింది సరుకులను, సామగ్రులను ఎగుమతి చేసుంది. (1) పరిశ్రమలకు కావలసిన యంత్రాలు మొదలైన సామగ్రులు; (2) విద్యుత్ సామగ్రులు; (3) నూనెబావుల త్రవ్వకం పనిముట్లు; (4) బొగ్గుపరిశ్రమకు అవసరమైన యంత్రాలు; (5) నీటిపారుదల సామగ్రులు; (6) ట్రాక్టరు; (7) వ్యవసాయక యంత్రసామగ్రి; (8) ఖనిజసామగ్రి; (9) ఇతర సరకులు;

భారతదేశం రష్యాకు ఈ క్రింది సామగ్రులకు ఎగుమతి చేస్తుంది. (1) తేయాకు (2) మసాలాద్రవ్యాలు (3) కొట్లు (4) చర్మాలు (5) ఉన్ని (6) పొగాకు (7) కాయగూరలు (8) ఇంజనీరింగు సామానులు.

1958 డిశెంబరులో ఈ రెండు దేశాలమధ్య ఒక ఒప్పందం కుదిరివుంది. దానితో ఈ రెండు దేశాలమధ్య వర్తకవ్యాపారాలు బాగా అభివృద్ధి చెందాయి. ఇప్పుడు ఈ ఒప్పందం కుదుర్చుకోడానికి జరిగిన సంభాషణలలో, రష్యా ఎంత సరుకును భారత దేశానికి అమ్మితే అంత మొత్తం సరుకును భారతదేశంలో కొనడానికి, ఏర్పాట్లు కుదిరాయి. 1959 లో రష్యా, తాను పూర్వం భారతదేశంతో వ్యాపారంచేసి ఆర్జించివున్న సొమ్ముతో చాలా సరుకులను కొనడానికి ఆమోదించింది.

ఈ ఒప్పందంమీద రష్యా తరఫున ఆర్థికం వాణిజ్యమంత్రి శ్రీ ఎస్. ఎస్. పత్రీచెవ్ సంతకం చేశారు. భారతదేశం తరఫున రాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్ సంతకం చేశారు.

పాక్ సైనికులచే మరో భారత ప్రాంతం ఆక్రమణ

మహిళల శిబిరంపై మూకలదాడి: రు 4500 అపహరణ

కలకత్తా, నవంబరు 16: మూర్షిదాబాద్ జిల్లాలోని పద్మనది ఒడ్డునగల కొంత భారత భాగాన్ని పాకిస్తాన్ సైనికులు నిన్న ఆక్రమించారని ఇక్కడ అధికారపూర్వకంగా తెలిసింది. ఈ వార్త అందగానే స్థానికపోలీసులు ఆ ప్రాంతానికి వెళ్ళారు; వివరాలు తెలియలేదు.

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో భారతదేశానికి చెందిన అరుంధతీ నగర్‌లోని శాంతిశిక మహిళల శిబిరంపై పాకిస్తాన్ బందిపోటు మూకలు దాడిచేసి, రు 4500 రొక్కం అపహరించారు.

ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఈశిబిరంలోని స్త్రీలకు మూడు రింగులు డబ్బు పంచుతున్నారు. ఆ సమయంలో బందిపోట్లు ప్రవేశించి తుపాకులతో కాల్పులు జరిపారు; చేతి బాంబులను నేలపైకి విసిరారు. ఈ శిబిరాన్ని పునరావాసశాఖ నిర్వహిస్తోంది.

మూకలు దాడిచేయడంతో స్త్రీలు భయభ్రాంతులై, రక్షణకోసం పరుగెడుతూ, ఘోల్లున అరిచారు. ఈశిబిరపు చిన్న గ్రామస్థులుకొచ్చి మూకలను పారద్రోలారు. గ్రామస్థులు ఇద్దరు బందిపోటును, రెండు తుపాకులను పట్టుకొన్నారు.

డబ్బు పట్టుకొని మూకలు పారిపోతూ, రక్షణకోసం కాల్పులు జరిపారు. దీనివల్ల ఒక గ్రామస్థుని చేతికి గాయాలు తగిలాయి.

ఈవార్త తెలియగానే ఆరోజు సాయంకాలం పోలీసులు అగర్తలనుండి అరుంధతీనగర్ చేరారు. త్రిపుర రాష్ట్రానికి రాజధానియైన అగర్తలకు అరుంధతీనగర్ రెండున్నర మైళ్ళ దూరంలో ఉంది.

భారత అధిక్షేపణి

నీలిభార్, నవంబరు 16: ముదబాపూర్ పరిహద్దులోని భారత భూభాగంలో పాకిస్తాన్ సైనికులు ప్రవేశించినందుకు నిరసన (తూర్పు పాకిస్తాన్) అధికారులకు కచార్‌లోని భారత డిప్యూటి హైకమిషనరు శ్రీ ప్ర అధిక్షేపణను తెలియజేశారు.

ఈప్రాంతంనుండి సైన్యాలను తక్షణమే ఉపసంహరించాలనీ, ఈ దురాక్రమణనుండి వైదొలగాలనీ ఈయన స్పష్టం చేశారు.

సైన్యం — నూట ఒప్పదం ప్రకారం పరిహద్దులను గుర్తించే పథకాన్ని షిలాంగ్‌లో భారత, పాకిస్తాన్ ఉన్నతోద్యోగులు చర్చిస్తున్న సమయంలో గత గురువారం వాడు రాంపూర్, తిలహ, పంజారి గ్రామాలలో పాకిస్తాన్ సైనికులు ప్రవేశించారు.

ఈప్రాంతంలో పాకిస్తాన్ సైనికులు బలవంతంగా ప్రవేశించారనీ, వీరు కందకాలు త్రవ్వడం ప్రారంభించారనీ అధికారవర్గంద్వారా తెలిసింది.

అవసరమైతే మళ్లీ పాక్‌లో సైనిక న్యాయస్థానాలు

కరాచీ, నవంబరు 16: సైనిక శాసన విధులనుండి సైన్యాల వన్నిటినీ పూర్తిగా ఉపసంహరిస్తున్నామనీ, సైనిక న్యాయస్థానాల వన్నిటినీ తక్షణమే రద్దుచేస్తున్నామనీ పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ ప్రకటించారు. కాని సాధారణ న్యాయస్థానాలు పరిస్థితి అదుపులోకి తేకపోతే, మళ్లీ సైనిక న్యాయస్థానాలను నెలకొల్పనున్నట్లుకూడా ఆయన చెప్పడింపారు.

కేంద్ర నిర్మాణానికి అవసరమైన సామగ్రులు; (8) నూనెబావుల త్రవ్వకం పనిముట్లు; (4) బొగ్గుపరిశ్రమకు అవసరమైన యంత్రాలు; (5) నీటిపారుదల సామగ్రులు; (6) ట్రాక్టరు; (7) వ్యవసాయక యంత్రసామగ్రి; (8) ఖనిజసామగ్రి; (9) ఇతర సరకులు;

భారతదేశం రష్యాకు ఈ క్రింది సామగ్రులకు ఎగుమతి చేస్తుంది. (1) తేయాకు (2) మసాలాద్రవ్యాలు (3) కొట్లు (4) చర్మాలు (5) ఉన్ని (6) పొగాకు (7) కాయగూరలు (8) ఇంజనీరింగు సామానులు.

1958 డిశెంబరులో ఈ రెండు దేశాలమధ్య ఒక ఒప్పందం కుదిరివుంది. దానితో ఈ రెండు దేశాలమధ్య వర్తకవ్యాపారాలు బాగా అభివృద్ధి చెందాయి. ఇప్పుడు ఈ ఒప్పందం కుదుర్చుకోడానికి జరిగిన సంభాషణలలో, రష్యా ఎంత సరుకును భారత దేశానికి అమ్మితే అంత మొత్తం సరుకును భారతదేశంలో కొనడానికి, ఏర్పాట్లు కుదిరాయి. 1959 లో రష్యా, తాను పూర్వం భారతదేశంతో వ్యాపారంచేసి ఆర్జించివున్న సొమ్ముతో చాలా సరుకులను కొనడానికి ఆమోదించింది.

ఈ ఒప్పందంమీద రష్యా తరఫున ఆర్థికం వాణిజ్యమంత్రి శ్రీ ఎస్. ఎస్. పత్రీచెవ్ సంతకం చేశారు. భారతదేశం తరఫున రాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్ సంతకం చేశారు.

ఫ్రాంక్‌ఫర్డ్‌కు రాధాకృష్ణన్ రాక

మైన్జ్ విశ్వవిద్యాలయంచే గౌరవ బిరుదప్రదానం

ఫ్రాంక్‌ఫర్డ్, నవంబరు 16: భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు డాక్టర్ యస్. రాధాకృష్ణన్ పారిస్ నుంచి విమానంలో నేడు ఇక్కడికి వచ్చారు. ఆయన పశ్చిమ జర్మనీలో నాలుగు రోజులు ఉంటారు. యూరోపుదేశాలలో వ్యాపిస్తున

కార్మికులకు విద్యావిధాన సూచనకు ప్రత్యేక సంఘం

యజమానుల, కార్మికుల ప్రతినిధులతో ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 16: పరిశ్రమలలోని కార్మికులకు విద్యావిధానాన్ని సూచించేందుకు ఒక కేంద్రమండలిని భారతప్రభుత్వం ఏర్పాటుచేసింది. దీనిలో యజమానుల, కార్మికసంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు.

ఈ పథకాన్ని ఈ మండలే నిర్వహిస్తుంది. కార్మిక సంఘాలను గురించీ, కార్మిక సంఘాలకు యజమానులకు ఉండవలసిన సంబంధాలను గురించీ, పరిశ్రమల నిర్వహణ, పరిశ్రమలలో క్రమశిక్షణలను గురించి కార్మికులకు బోధిస్తారు. దీనికి సంబంధించిన పథకాన్ని రూపొందించేందుకు ఈ మండలి విధానాన్ని సూచిస్తుంది.

ఈ పథకాన్ని అమలుచేసేందుకు అధ్యాపకులకు శిక్షణ కూడా వీరు ఏర్పాటుచేస్తారు. వివిధ ప్రాంతాలలోని కార్మికులకు ఆయాభాషలలో శిక్షణ ఇస్తారు. ఈ పథకాన్ని అమలుచేయడంకూడా ప్రారంభమైంది. బొంబాయిలో సుమారు ఆరవైమంది అధ్యాపకులకు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పూర్తిఅయిన తరువాత వీరు దేశంలోని వివిధ ప్రాంతాలలోను పరిశ్రమలలో వీరు కార్మికులకుబోధించే అధ్యాపకులను తయారుచేస్తారు. ఈ అధ్యాపకులు తమ పరిశ్రమలేదా తాము పనిచేసే ప్రాంతంలోని కార్మికులకు శిక్షణ ఇస్తారు.

ఈ పథకాన్ని అమలు చేయడానికి ద్వితీయ ప్రణాళికలో అరవైలక్షల రూపాయలు కేటాయించారు.

'క్విట్ ఆఫ్రికా' ఉద్యమం

డిసెంబరు 1 వ తేది కార్యక్రమం ప్రకటన

కెయిరో, నవంబరు 16: ఆఫ్రికా ఆసియా ఖండాలలో అంతటా డిసెంబరు 1 వ తేదిని "క్విట్ ఆఫ్రికా" దినంగా పరిగణించాలని విజ్ఞప్తిచేసూ ఆఫ్రికా ఆసియా దేశాల సాహాయ్యసంఘ శాశ్వత కార్యాలయం ఆ తేది కార్యక్రమం వివరిస్తూ ఒక ప్రకటన చేసింది. "సామ్రాజ్యవాదులు ఆఫ్రికా నుంచి నడొలగా"లని కోరుతూ ప్రారంభించిన ఉద్యమమిది.

ఆ తేదిని ఆఫ్రికా ఆసియా ఖండాలలో అంతటా ఊరేగింపులు, బహిరంగ సభలు, ప్రదర్శనలు పెద్దయెత్తున జరపాలని కార్యాలయం విజ్ఞప్తి చేసింది. "సామ్రాజ్యవాదులు వెంటనే ఆఫ్రికానుంచి వైదొలగా"లని అంతిమంగా హెచ్చరించడం ఈ ఉద్యమం లక్ష్యం.

నూనె పరిశ్రమకు సహకార సంఘాలు

మంత్రి భగవంతరావు సూచన

హైదరాబాదు, నవంబరు 17: ఇక ముందు గ్రామాల్లో గానుగ పరిశ్రమ పబ్లిక్ సొసైటీలు, ట్రస్టులద్వారానూ సహకార సంఘాలద్వారా జరుగవలసి వుంటుందని పరిశ్రమలమంత్రి శ్రీ భగవంతరావు చెప్పారు.

నగరంలో నూనె సహకార సంఘాలు, సర్కార్లు, రాయలసీమ, తెలంగాణా మూడుప్రాంతాల కేంద్ర సంఘాలుకలిసి నూనె పరిశ్రమ సహకార సమాఖ్య ఏర్పడాలనికూడా మంత్రి సూచించారు.

మంత్రి నిన్న ఆంధ్రప్రదేశ్ గ్రామ నూనె పరిశ్రమ సహకార సంఘాల పథకం ప్రారంభించారు. లింగపల్లిలో హైదరాబాదు నూనె పారిశ్రామిక సహకార సంఘంపద్ధ జరిగిన పథకం శ్రీ కట్టూరు సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. "ఈ పరిశ్రమకు మంచి భవిష్యత్ వుంది. పరిశ్రమ అంతా సహకార వ్యవస్థ క్రిందకిక ప్రోత్సాహ ప్రభుత్వ సహాయం పూర్తిగా లభ్యమవుతుంది" అని కూడా శ్రీ భగవంతరావు అన్నారు.

శ్రీ సుబ్బారావు తమ ఉపన్యాసంలో గానుగ పరిశ్రమలో వ్యక్తులకు, సహకార సంఘాలకుకూడా ప్రోత్సాహమివ్వాలని చెప్పారు.

శ్రీ శ్రీరాం చంద్రమౌళి వందనము లర్పించారు.

ఆంధ్ర మహిళాసభలో బాలల దినోత్సవం

మద్రాస్, నవంబర్ 17: ఆంధ్ర మహిళాసభ వర్సింగ్ హోంలో ఈ నెల 14 వ తేదీన బాలల దినోత్సవం జరిగింది. శ్రీమతి వి. లక్ష్మీపార్వతి సభ్యులకు స్వాగతం ఇచ్చారు. డాక్టరు నాగసామి పిల్లల ప్రమాదాల నివారణ గూర్చి మాట్లాడారు. కుటుంబ నియంత్రణ ఉద్యోగి డాక్టరు కమలాదేవి వందనము అర్పించారు. బ్రిటిష్ కౌన్సిల్, అమెరికా సమాచారశాఖవారు పరిశుభ్రతచేసిన పిల్లల ఫోటోల ప్రదర్శనం జరిగింది. పుట్టినరోజుమీద పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

పాఠశాల విద్యార్థుల ప్రదర్శనం

మద్రాస్, నవంబర్ 17: బాలల దినోత్సవాల సందర్భమున నిన్న మధ్యాహ్నం నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థుల ప్రదర్శనం జరిగింది. అఖిల భారత బాలికాసమితి యూనియన్ వ్యవస్థాపకార్పరసన్ స్టేడియం వద్ద జరిగిన పుష్పవానికి ముఖ్యమంత్రి శ్రీ కామరాజు అధ్యక్షత వహించారు. మేయరు శ్రీమతి తారా చరియన్ ప్రాంగణమిచ్చి పుష్పవాల ఉద్దేశ్యాన్ని వివరించారు.

యస్. సి. సి., ఎ. సి. సి. బాల భటులు, గర్ల్ గైడ్సు చేసిన వందనమును ముఖ్యమంత్రి స్వీకరించారు. రెండు గంటలసేపు బాల బాలికలచే వ్యాయామ ప్రదర్శనం జరిగింది. సెకండరీ పాఠశాలలు, కార్పరేషన్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థినులు భారతీయ నృత్యం చేశారు.

భారత్‌కు పశ్చిమ జర్మనీ సహాయం

బాన్‌లో సంప్రదింపులు

బాన్, నవంబరు 16: పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఇస్తానన్న నాలుగుకోట్ల డాలర్ ఋణాన్నిగురించి సంప్రదింపులు జరిపేందుకు యూరప్‌లోని భారత ఆర్థికవ్యవహారాల కమీషనర్ జవరల్ శ్రీ టి. స్వామినాథన్ నిన్న ఇక్కడకు వచ్చారు. నేటి సంప్రదింపులలో చాలవరకు సమాధానం కుదిరినట్లు తెలిసింది.

ఈయన నిన్న ఇక్కడినుండి లండనుకు బయలుదేరి వెళ్లారు. తిరిగి 27 వ గాని, 28 వ గాని వస్తారనీ, అప్పుడు ఖరారు కాగలదనీ తెలుస్తోంది. విషయాలు చాలవరకు రూపొందించారనీ, వడీ చాలా సమంజసంగా ఉంటుందనీ కూడా తెలిసింది.

ఈ ఋణంగాక, మరో ఆరుకోట్ల వరకూ సహాయం చేస్తామని పశ్చిమ జర్మనీ వాగ్దానం చేసినట్లుకూడా తెలుస్తోంది.

ఉన్నత పాఠశాలల విద్యార్థుల వ్యాసరచన పోటీ

కలకత్తా, నవంబరు 16: బ్రూక్ బాండ్ (ఇండియా) సంస్థ (లేయాకు అమ్మకం సంస్థ) కలకత్తా విద్యాశాఖ ఆధ్వర్యాన కలకత్తా, హౌరా, హుగ్లీ, 24 పరగణాలలోని ఉన్నత పాఠశాలల విద్యార్థుల వ్యాసరచన పోటీ ఇటీవల జరిగింది. ఒక్కొక్క పాఠశాలలో, పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో మంచి వ్యాసాలు వ్రాసిన ఇద్దరేసి విద్యార్థులకు "మెడల్ సర్టిఫికెట్ల" బహుమతులను ఇచ్చారు. ఈ బాలు జిల్లాలోని విద్యార్థులు వ్రాసిన ఉత్తమ వ్యాసాలను ఇంకొక సంఘం పరిశీలించి వాటిలో మూడు ఉత్తమ వ్యాసాలను యెన్నికచేసింది. ఈ బహుమతులు పొందిన ముగురు విద్యార్థులను "బ్రూక్ బాండ్ టీ సంస్థ" కర్మాగారాలవద్దకు విజ్ఞానయాత్రగా తీసుకువెళ్లారు. ఆయా కేంద్రాలలో జరిగే పనులను విద్యార్థులు గ్రహించారు. విజ్ఞానయాత్ర పదిరోజులు జరిగిన తరువాత ఆ విద్యార్థుల గౌరవార్థం సభను "బ్రూక్ బాండ్ టీ సంస్థ" అధ్యక్షుడు శ్రీ జి. కె. మూర్తి ఏర్పాటుచేశారు. ఉత్సాహవంతులైన యువకులకు ఈ పరిశ్రమలో ఉద్యోగావకాశాలు చాలా గలవని వివరించారు. ఇటువంటి పోటీలలో ఇదే మొదటిది.

ఎడ్లధరలు

హైదరాబాదు, నవంబరు 16: రాష్ట్రంలో ఎడ్లధరలు ఈ విధంగా ఉన్నాయి.

విజయనగరం: మొదటితరగతి: 2 నుంచి 4 వరకు పళ్లుచేసిన ఎడజత 680-980, 4 నుంచి 6 వరకూ పళ్లుచేసిన జత 570-820. పూర్తిగా పళ్లుచేసిన జత రు 400-620.

ఒంగోలు- ఇక్కడ పేరాలేమీ జరుగలేదు.

కందుకూరు: మొదటితరగతి: 2 నుంచి 4 వరకు పళ్లుచేసినవి రు 950-1050. 4 నుంచి 6 వరకు పళ్లుచేసినవి రు 1100-1200.

రెండవ తరగతి: 2 నుంచి 4 వరకు పళ్లుచేసినవి రు 850-950 4 నుంచి 6 వరకు పళ్లుచేసినవి రు 1000-1100 పూర్తిగా పళ్ళుచేసినవి రు 850-900.

"అమెరికా వాణి" డైరెక్టరు శ్రీ హెన్రీ లూయిస్ ఇటీవల మద్రాసుకు వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు అమెరికా వ్యవహారాల శాఖాధికారి శ్రీ జాన్ బిగ్గిన్ స్వాగతం చెప్పారు. ఎడమనుంచి: శ్రీ ఓర్ల్ హోవ్ కిన్స్, శ్రీమతి బిగ్గిన్, శ్రీయుతులు లూయిస్, జాన్ బిగ్గిన్.

బ్రిటిష్ సర్జన్ సర్ హారీప్లాట్‌కు మేయర్ శ్రీమతి శారాబరియన్ 10 వ తేదీన సేడియంవద్ద పౌరసన్మానం చేశారు.

ఇటీవల గుంటూరుజిల్లా కొలపాడు గ్రామములో, శ్రీ వాసుమోతు పిచ్చయ్య చౌదరి ఆధ్వర్యమున తెనాలి పర్కిల్ హోస్టల్ ఇన్‌స్పెక్టరుచే, శ్రాంచి హోస్టాఫీసుకు ప్రారంభోత్సవము జరిపారు.



అమెరికా తపాలాశాఖలో ఆధునిక యంత్రాల సహాయంతో చాలా పని జరుగుతున్నది. 1957 లో ఆశాఖ 6,000 కోట్ల లేఖలు, 100 కోట్ల బంగీలు బట్వాడా చేసినదని అంచనా. ఈ చిత్రంలో ఒక ఇంజనీరు 'ఫోటో ఎలెక్ట్రిక్' యంత్రాన్ని పరీక్షిస్తున్నారు. ఇది లేఖలమీద ఉండే చుక్కల సంకేతాలకు అర్థం తెలిపి గమ్యస్థానం నిర్ణయిస్తుంది.

ఆంధ్రా బ్యాంకు ఉద్యోగి హత్య

(1 వ పేజీ తరువాయి)

ఇద్దరి ఆచూకీ ఇంకా తెలియలేదు.

నారాయణస్వామి శుక్రవారం ఉదయం సూర్యనారాయణను అతని ఇంటివద్ద కలుసుకొని మధ్యాహ్నం తొమ్మిదింపావుకు బ్యాంకుకు బయలుదేరినట్లు తెలుస్తోంది.

సూర్యనారాయణ కనబడటం లేదని భార్యాదు అందిన వెంటనే బంధువులు ఆ ప్రదేశంలో దర్యాప్తు ప్రారంభించారు. శనివారం ఉదయం మృతుని మిత్రులు కొంతమంది బ్యాంకు పనులలోకూడ నారాయణస్వామిని పార్టీ తీసుకొని వెళ్ళారు.

శ్రీ సూర్యనారాయణ 1949 లో ఆంధ్రా బ్యాంకు ఉద్యోగంలో చేరారు. ఈయన కొన్ని సినిమాలలో కూడ నటించారు. సువర్ణ సుందరి చిత్రంలో నాయకుని పాత్ర ధరించారు. రామాంజనేయ యుద్ధంలో ఈయన లక్ష్మణుని పాత్ర ప్రేక్షకుల మన్ననలను అందుకొన్నది. ప్రస్తుతం రెండు, మూడు చిత్రములలో నటిస్తున్నారు.

శ్రీ సూర్యనారాయణకు భార్య, పలుగురుపిల్లలు వున్నారు.

దక్షిణ రాష్ట్రాల నీటివనరులు

(1 వ పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్, మైసూర్, మద్రాస్, కేరళ రాష్ట్రాలకు అదనంగా నలభై కోటి రూపాయలు యివ్వటానికి భారత ప్రభుత్వం అంగీకరించింది. అని కేంద్ర వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప వివరించారు.

అఖిలభారత పశు ప్రదర్శనం

భారత పశు, కోళ్ల ప్రదర్శనము గోపాలకులు పనూ వేళముపచ్చే ఫిబ్రవరి 15 నుంచి బెంగుళూరులో జరుగుతుందని వీరు చెప్పారు. ఎక్కువ పాలిచ్చే పశువులకు రు 25 వేల రొక్కం బహుమానము యింకా కప్పులు షీల్డులు బహూకరించ బడతాయన్నారు.

బెంగుళూర్‌లో కోళ్లకేంద్రం

బెంగుళూర్‌లో దక్షిణ జుండలకోళి కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికి సన్నాహాలు జరుగుతున్నాయని గూడా శ్రీ కృష్ణప్ప తెలిపారు.

ఎమ్. సి. సి. 177 పరుగులు

కిడ్నీ, నవంబరు 17: న్యూ సౌత్ వేల్స్‌లో బోడీలో మూడవరోజున ఈ వేళ ఆటముగిసేసరికి ఎమ్. సి. సి. జట్టు రెండవ ఇన్నింగ్సులో వికెట్ నష్టంలేకుండా 123 పరుగులు చేశారు. అంతకు ముందు ఎమ్. సి. సి. జట్టు మొదటి ఇన్నింగ్సులో 177 పరుగులకు అవుటుఅయ్యారు. న్యూసౌత్ వేల్స్ జట్టు 7 వికెట్లకు 891 పరుగులు చేసి మొదటి ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు.

ఈ పోటీ రేపు సమాప్తం అవుతుంది.

పాకిస్తాన్ ప్రభుత్వంతో తెగతెంపులు చేసుకోవాలి

భారతప్రభుత్వానికి హిందూమహాసభవిజ్ఞప్తి

బొంబాయి, నవంబరు 16: "పాకిస్తాన్ ప్రస్తుత ప్రభుత్వంతో రాయబార సంబంధాలన్నింటినీ తెగతెంపులు చేసుకోవలసినదిగా" భారత ప్రభుత్వానికి అఖిలభారత హిందూ మహాసభ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. హిందూ మహాసభ కార్యవర్గం సమావేశం ఇక్కడ రెండు రోజులు జరిగింది.

బొంబాయి, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర ప్రతినిధులు సమావేశానికి వచ్చారు. మహంత దిగ్విజయనాథ్ అధ్యక్షత వహించారు.

"నలంప్రకారం కాక ఆకస్మాత్తుగా పాకిస్తాన్‌లో ఏర్పడిన సైనిక నియంతృత్వ ప్రభుత్వాన్ని" భారత ప్రభుత్వం గుర్తించరాదని తీర్మానంలో వివరించారు. భారతదేశ సమైక్యత, భద్రతకూ, పాకిస్తాన్‌లోని సైనిక నియంతృత్వం పెద్ద ప్రమాదమని తీర్మానంలో వివరించారు. జవరల్ అయూబ్ ఖాన్ చెబరింపులూ, అశాంతి సరిహద్దులలో పాకిస్తాన్ సైనికుల దాడుల దృష్ట్యా దేశరక్షణ యేర్పాట్లు కట్టుదిట్టంగా జరిపించవలసినదిగా భారత ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

భారతదేశ ప్రాంతంలోకి కమ్యూనిస్టుచైనా సైన్యాలు చొచ్చుకురావటం, కిందటి ఆరోపరులో ఉభయదేశాల సైన్యాల మధ్య సంఘర్షణ జరగడం యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనలుకావని హిందూ మహాసభ కార్యవర్గం అభిప్రాయ పడుతోంది. ఇటువంటి సంఘటనల దృష్ట్యా పశ్చిమప్రాంతం నుంచేకాక, తూర్పు నుంచికూడా భారతదేశ భద్రత ప్రమాదం ఏర్పడుతోందని హిందూ మహాసభ కార్యవర్గం భావించి "అంతర్జాతీయ వ్యవహారాలలో కమ్యూనిస్టులతోటి యంత్రాలు"అనే విధాన విధానాన్ని పునః పరిశీలించ వలసినదిగా భారత ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. ఆయుధాల విషయంలో ఇతరదేశాలపై ఆధారపడ నవసరంలేకుండా దేశరక్షణకు కావలసిన వచ్చేఆయుధాలన్నీ భారతదేశంలోనే తయారయ్యేందుకు అనుగుణంగా పారిశ్రామిక విభాగాన్ని పటిష్ఠపరచి వలసినదిగా భారతప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజకీయ విభాగాల సందర్భంలో అమెరికానుంచో, రష్యా నుంచో ఆదేశాలనుపొందే కక్షల నుంచి అరాచకీయకలహాలు రాకుండా చేయవలసినదిగా కోరారు. ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని సంయుక్త మహారాష్ట్రం, మహాగుజరాత్ లుగా విభజించవలసిందిగా ఉద్యమాన్ని బలపరుస్తూ ఒక తీర్మానం చేశారు. ఆ ఉద్యమంలో విరివిగా పాల్గొనవలసినదిగా గుజరాత్, మహారాష్ట్ర హిందూ మహాసభ శాఖలను కోరారు.

రాజధానిలో ప్రకాశం విగ్రహ ప్రతిష్ఠ

మేయరుచే పౌరసంఘం ఏర్పాటు

హైదరాబాదు, నవంబరు 17: ఆంధ్ర రాజధానినగరం హైదరాబాదులో ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు విగ్రహ ప్రతిష్ఠకు సన్నాహం జరుగుతోంది.

ఇందుకోసం నిధివసూలుకు హైదరాబాదు మేయరు శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ పురప్రముఖులతో ఒకసంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఈ విగ్రహాన్ని పబ్లిక్ గార్డెన్సుకు ఎదురుగానున్న చేరస్థలాలో ఏర్పాటు చేస్తారు. ఇది శాసనసభ, శాసనమండలి భవనాలకు సమీపంగా వుంటుంది.

విగ్రహ ప్రతిష్ఠకు అలంకరణలకు 80 వేల రూపాయలు ఖర్చుకావచ్చునని శ్రీ ముదిరాజ్ చెప్పారు.

ఇంజనీరింగ్ డిప్లొమాలు

కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం సూచన

పూనా, నవంబరు 14: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో కొన్నిటికి అవసరమైన అర్హతలు నిర్ణయించే సందర్భంలో సివిల్, మెకానికల్ ఇంజనీరింగు డిప్లొమాలవంటివాటినికూడా గుర్తించే విషయం ఆలోచనలో ఉన్నదని, రాష్ట్రప్రభుత్వ సాంకేతిక విద్యా సంస్థ ప్రసాదించే డిప్లొమాను, మరికొన్ని డిప్లొమాలను గుర్తించాల్సిందిగా కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్రప్రభుత్వం అడిగిందనీ ప్రభుత్వం తెలియజేసింది. డిప్లొమా విద్యార్థులను బి. ఇ. యూడవ సంవత్సరంలో చేర్చుకోవడం విశ్వవిద్యాలయాల అధికారానికి సంబంధించినదనికూడా తెలిపింది.

సెనేట్ సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య డిసెంబరు 5 వ జరిగే సమావేశంలో ఈ విషయాలు చర్చకు లేనున్నారు.

కడెం ప్రాజెక్టు

నివేదిక సమర్పణ

హైదరాబాదు, నవంబరు 17: కడెం ప్రాజెక్టు కొట్టుకొనిపోయిన విషయంపై విచారణ జరిపిన "తిరుమల అయ్యంగార్ సంఘం" రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఇదివరకన్నదూరాలంటివి భరద వచ్చిన కారణంగానే ప్రాజెక్టుకు గండిపడినదని పరిశీలక సంఘం అభిప్రాయం వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

వరంగల్ ఆయుర్వేద కళాశాల ఎన్నికలు

వరంగల్లు, నవంబర్ 16: వరంగల్ శ్రీ అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాల ఎన్నికలు జరిగినవి. కోశాధ్యక్షులుగా శ్రీ ముదిగొండ చిదవీరభద్రయ్య, కార్యదర్శిగా డా॥ చిలి వీరభద్రరావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ యం. యస్. రాజలింగం (ఎమ్. ఎల్. ఎ.) ఎన్నికైనారు. ఈ ఎన్నికలను ఆయుర్వేద విభాగపు ప్రత్యేకోద్యోగి పర్యవేక్షించారు.

పారిశ్రామిక పెట్టుబడి సంస్థచే రు 4 కోట్లకు ఋణపత్రాల జారీ

న్యూఢిల్లీ, నవంబర్ 16: భారత పారిశ్రామిక ఆర్థిక సహాయసంస్థ, రు 4 కోట్లకు ఋణపత్రాలు జారీచేయాలని నిశ్చయించింది. వీటి గడువు 10 సంవత్సరాలు. వడ్డీ నాలుగుంబాతిక శాతము.

నూరు రూపాయల విలువగల బాండు పత్రాలను 99 రూపాయలకే జారీ చేస్తారు.

వీటి అమ్మకాన్ని యీనెల 24 వ ప్రారంభించి 29 న నిలిపివేస్తారు. ఒకవేళ జారీచేయబడిన మొత్తం యీలోపుగానే వసూలు అయ్యేపక్షంలోయింకా ముందుగానే నిలిపివేయవచ్చు.

కొన్ని సంస్థలు, పెద్ద పెద్ద మొత్తాలకు బాండ్లు తీసుకోటానికి యిదివరకే అంగీకారం తెలిపి ఉన్నాయి. సంస్థలే కాకుండా ప్రజలుసూడా విరివిగా ఈ పత్రాలను తీసుకొంటారని భావిస్తున్నట్టు పారిశ్రామిక పెట్టుబడి సంస్థ నేడొక ప్రకటనచేసింది.

అసలును, వడ్డీని చెల్లించే విషయంలో కేంద్రప్రభుత్వం, యీబాండు పత్రాలకు హామీయిచ్చి ఉన్నది.

భారత ట్రస్టులచట్టము భీమాచట్టము బ్యాంకింగ్ కంపెనీల చట్టాలకింద వీటిని ఆమోదించబడిన పత్రాలుగా గుర్తించారు. రిజర్వుబ్యాంకు షెడ్యూలు బ్యాంకులకు అడ్వాన్సు చేయటానికి అర్హతగల సెక్యూరిటీలుగా కూడా యివి గుర్తించ బడ్డాయి. మద్రాస్, బెంగుళూర్, బొంబాయి కలకత్తా-ఢిల్లీ నగరాలలోని రిజర్వుబ్యాంకు కార్యాలయాలలో బాండు పత్రాలను అమ్మకానికి పెడతారు.

ఈబాండ్లను గురించిన పూర్తి వివరాలను దరఖాస్తు పత్రాలను ప్రైవేటుబ్యాంకు కార్యాలయాలకు పారిశ్రామిక పెట్టుబడిసంస్థ కార్యాలయాలకు బ్రాంచీ తెప్పించుకోవచ్చు. 1948 లో నెలకొల్పబడిన ఈ సంస్థ లోగడ పన్నెండువందల కోట్ల రూపాయలకు రెండుదఫాలుగా బాండ్లు జారీచేసి ఉన్నది.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

బుధవారం 19-11-58 | 68 పేజీలు: 25 నయాపైసలు

ఈ సంచికలో ప్రత్యేకాకర్షణ:

రాజూ - రైతూ
[బాపు బొమ్మల కథ]
★ ★ ★
నమ్మరానివాడు
(కథ) మధురాంతకం రాజారాం
★ ★ ★

వైశాఖికులు: ఆదిరాజు, దూపాటి "ప్రవీణ్"
చేసుకున్న దారీ చూసుకున్న మార్గము (కథ) "వాహిని"
దేహం—గేహం (కథ) "అమరేంద్ర"
పునరపిజననం (,,) పోరంకి దక్షిణామూర్తి
నిర్మల మొగుడు (,,) బాలగంగాధరతిలక్
రాజధానిలోని పెద్ద కట్టడాలు } పాలంకి వెంకటరామ చంద్రమూర్తి
ఇది నిజమేనా? (వనితాలోకం) డి. కోమలాదేవి
ఫ్రాకు కటింగ్ (,,) మంగళాకందూర్
అమ్మమ్మతో అరగంట (,,) ఉప్పల లక్ష్మణమూర్తి

ఇంకా న్యూఢిల్లీ లేఖ, లేఖనలీల, నక్షత్ర ఫలితాలు, ఆంధ్ర మహాభారతం, కేటూ దూప్లికేటూ, సినిమా వగైరా.

క్రీడారంగం

కంట్రాక్టర్ 110 పరుగులు

వెస్ట్‌ఇండీస్‌తో అధ్యక్షుని జట్టు క్రికెట్ పోటీ డ్రా

అహ్మదాబాదు, నవంబరు 16: భారత టెస్ట్ ఆటగాడు నారీ కంట్రాక్టర్ 110 పరుగులుచేసి, వెస్ట్‌ఇండీస్ జట్టుతో క్రికెట్ పోటీలో భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు అధ్యక్షుని జట్టు ఓటమిచెందకుండా కాపాడారు. ఈ మూడురోజుల పోటీ నేడు డ్రా అయినది.

కంట్రాక్టర్ ఈ వేళ 880 నిమిషాలసేపు బాట్ చేశారు. 10 'ఫోర్స్' కొట్టారు. అధ్యక్షుని జట్టు రెండవ ఇన్నింగ్సులో కంట్రాక్టర్ మొత్తం 860 నిమిషాలసేపు బాట్ చేసి, 11 'ఫోర్స్' కొట్టారు.

ఈ పర్యటనలో వెస్ట్ ఇండీస్‌తో పోటీలలో 100 పరులకు మించి చేసిన రెండవ బాట్స్‌మన్ కంట్రాక్టర్. మొదటివాడు పర్వేజ్ ఆటగాడు సేన్ గుప్తా.

స్కోర్ వివరాలు: వెస్ట్ ఇండీస్ - 6 వికెట్లకు 816 పరుగులుచేసి మొదటి ఇన్నింగ్స్ ముగిసినట్లు ప్రకటించారు.

అధ్యక్షుడు జట్టు మొదటి ఇన్నింగ్స్ 124. రెండవ ఇన్నింగ్స్ - రాయ్ 21, కంట్రాక్టర్ 110, దురాని 14, హజారే 10, సుందరి 15, శోధన్ 9, దల్జిత్ సింగ్ 12, ఘోష్ 15, జాఫర్ 0, పటేల్ (బాట్ అవుటు) 0, గులాం అహ్మద్ బాట్ చేయలేదు. ఎక్స్‌ట్రా 21. మొత్తం 227.

వెస్ట్ ఇండీస్ బౌలర్లలో హాల్ 47 పరుగులకు 2 వికెట్లు, సోలర్ (48) 2, స్మిత్ (68) 5 తీసుకొన్నారు.

మొదటి టెస్ట్: భారతజట్టు ఎన్నిక

అహ్మదాబాద్, నవంబరు 16: బొంబాయిలోని బ్రాబోర్న్ స్టేడియంలో నవంబరు 28 వ తేదీన వెస్ట్ ఇండీస్‌తో ప్రారంభమయ్యే మొదటి టెస్టులో భారత దేశం తరఫున ఈ దిగువ పేర్కొనిన ఆటగాళ్ళు పాల్గొంటారని కంట్రాక్టర్ ఇక్కడ ప్రకటించారు.

గులాం అహ్మద్ (కెప్టన్), ఎస్. [illegible] ఉమ్రిగార్, విజయ్ మన్‌జ్రేకర్, సుభాష్‌గుప్తే నారీ కంట్రాక్టర్, జి. ఎస్. రామచంద్, గులాంగార్డ్ జయసింగ్ పోర్బజేపంకజ్ రాయ్ చందూ బోర్డే 12 వ వాడు వసంత్ రంజనే విజయ్-దల్ జిత్ సింగ్ సేన్ గుప్తా.

గులాంగార్డ్ (బొంబాయి) చందూ బోర్డే (బరోడా) మొదటిసారి భారత దేశం తరఫున టెస్ట్‌పోటీలో పాల్గొంటున్నారు.

రోవర్స్‌కప్ ఫైనల్‌లో కాల్‌టెక్స్

బొంబాయి, నవంబరు 16: రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో ఈ వేళ బొంబాయి కాల్‌టెక్స్ స్పోర్ట్సుక్లబ్ జట్టు 2-1 గోల్సులో కరాచీ కీమారి మహమ్మడన్స్‌ను ఓడించి ఫైనల్‌లో ప్రవేశించారు.

కాల్‌టెక్స్ తరఫున ఒలింపిక్ సెంటర్ ఫార్వర్డ్ కెనిలీ డిసోజా ప్రథమార్థంలో రెండు గోల్సు చేశారు.

ఫైనల్‌లో మంగళవారం బాదు కాల్‌టెక్స్ జట్టుకు కలకత్తా మహమ్మడన్ స్పోర్టింగ్ జట్టుకు పోటీ జరుగుతుంది.

ఆంధ్ర పోలీసు గెలుపు

న్యూఢిల్లీ, నవంబరు 16: డ్యురాండ్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో నేడు ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు 5-2 గోల్సులో జెవలాలి ఆర్డిలరీ కేంద్రాన్ని ఓడించి క్వార్టర్ ఫైనల్ రౌండు చేరుకొన్నారు.

రెండవ పోటీలో మద్రాసు రెజిమెంటల్ కేంద్రంజట్టు 2-1 గోల్సులో సికిందరాబాదు ఇ. ఎమ్. ఇ. కేంద్రాన్ని ఓడించి సెమిఫైనల్స్‌లో ప్రవేశించారు. సికిందరాబాదు ఫార్వర్డ్సు తమకు లభించిన అవకాశాలను వినియోగించుకొన్నట్లయితే అవలీలగా నెలుపొంది ఉండేవారు. మద్రాసు రెజిమెంటల్ కేంద్రం తరఫున జాయర్, రాజమని చెరొక గోలుచేశారు. రెజిమెంటల్ కేంద్రం ఆటగాడు అయిదాస్ తమ గోలులోనికి బంతికొట్టిన కారణంచేత సికిందరాబాదు జట్టుకు ఒకగోలు లభించినది.

హైదరాబాద్, జెవలాలిజట్ల పోటీ చాలా బాగా జరిగినది. ఉభయపక్షాల వారుకూడా చేత నైనన్ని గోల్సు చేశారు. ఆంధ్ర పోలీసు జట్టులో మాయిన్, పాలె చెరొక గోలుచేశారు. లాయిక్ తరఫున గా మూడు గోల్సుచేసి 'హాట్ ట్రిక్' సాధించారు. ఈ టూర్నమెంటులో మొదటి హాట్ ట్రిక్ సాధించిన ఘనత లాయిన్‌కు దక్కినది. జెవలాలీ తరఫున వరదరాజన్, చెరియన్ చెరొక గోలు చేశారు.

సిటీ ఫుట్‌బాల్

మద్రాసు, నవంబరు 17: పోలీస్ సర్వీస్ సొసైటి ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టూర్నమెంటు సెమిఫైనల్‌లో గత సాయంకాలం వింగో స్పోర్ట్సుక్లబ్ జట్టుకు, మైసూర్ సంఘంజట్టుకు రెండవసారి జరిగిన పోటీ డ్రా అయినది. వింగో తరఫున రాజబాదర్, మైసూర్ తరఫున సుందర్ ఒకొక్క గోలు చేశారు.

రెండవపోటీలో దక్షిణ రైల్వే ఎథిటిక్ సంఘం జట్టు 3-1 గోల్సుతో మద్రాసు సిటీ పోలీసును ఓడించి సెమిఫైనల్ రౌండు చేరుకొన్నారు. దక్షిణ రైల్వే పక్షాన పద్మనాభన్, హనుమంతిరావు చెరొక గోలు, సిటీ పోలీసు సెంటర్ ఫార్వర్డ్ ఒకగోలు చేశారు.

దివాన్ గెలుపు

లక్నో, నవంబరు 16: టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్స్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో ఈ వేళ జాతీయ ఛాంపియన్ గౌతమ్ దివాన్ 3-0 గేమ్సులో సుధీర్ ధాకర్సను ఓడించారు. స్కోర్లు 21-18, 21-17, 21-16.

పురుషుల డబుల్స్ ఫైనల్‌లో జి. దివాన్, ఎస్. ఠాకర్సి 3-0 గేమ్సుతో హెచ్. బి. వకీల్, ఎస్. ఇరానీలను ఓడించారు. స్కోర్లు 21-19, 21-15, 21-18.

స్త్రీల సింగిల్స్ ఫైనల్‌లో జాతీయ ఛాంపియన్ కుమారి రాఖేల్ జాన్ 3-1 గేమ్సులో డిల్లీ ఛాంపియన్ కుమారి ఊర్మిళ ఖన్నాను ఓడించారు. స్కోర్లు 21-19, 14-21, 21-18, 24-22.

జూనియర్స్ సింగిల్స్ ఫైనల్‌లో హెచ్. బి. వకీల్ (బొంబాయి విశ్వవిద్యాలయం) 3-0 గేమ్సుతో రంగూన్ వాలా (బొంబాయి) ను ఓడించారు. స్కోర్లు 21-19, 21-10, 21-13.

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో ఇరానీ రాఖేల్ జాన్ 2-0 గేమ్సుతో అశోక్ కపాడియా, సీతా అయ్యర్‌లను ఓడించారు. స్కోర్లు 21-10, 21-16.

స్వీడన్ యువ బలాఢ్యుడు లెఫ్టినెంట్ జనరల్ ఆకెల్ జంగ్‌డాల్ 12 వ తేదీన న్యూఢిల్లీలో భారత పదాతి బలాధ్యక్షుడు జనరల్ కె. ఎస్. తిమ్మయ్యను సందర్శించారు.

అమెరికన్ కాంగ్రెసు ప్రతినిధుల సభకు రెండవసారి ఎన్నికైన భారతీయుడు శ్రీ దలీప్‌సింగ్ సాండ్. ఎన్నికలు ఈనెల 4 వ జరిగాయి. ఈసారి 17 వేల ఓట్ల తేడాతో రిపబ్లిక్ ప్రత్యర్థిని ఓడించారు.

'ప్రజల హృదయాలలో శాంతికాంక్ష వేరుదన్నాలి'

అప్పుడే ప్రపంచశాంతికై జరిగే కృషి ఫలిస్తుందని శ్రీ ధేబర్ ఉద్బోధ

భోపాల్, నవంబరు 16: ప్రజల హృదయాలలో, మానవులలో శాంతి కాంక్ష వేరుదన్నితేగాని, ప్రపంచంలో శాంతి సంస్థాపనకోసం జరిగే ప్రయత్నాలు ఫలించవు. భారతీయులలో ఆ కాంక్ష బాగా నాటుకొనేటట్లుచేసే బృహద్వ్యాపారాన్ని కాంగ్రెస్ తన బుజాలపై వేసుకొన్నది. ఈ కృషిలో కాంగ్రెస్ కృతకృత్యులయ్యేటట్లు సేవాదళాలు చూడాలి - అని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ అన్నారు.

అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ సమీకరణం నేడిక్కడ జరిగింది. దేశం అన్నిప్రాంతాలనుంచీ దాదాపు 8000 మంది స్వచ్ఛంద సేవకులు వచ్చి హాజరయ్యారు. శ్రీ ధేబర్ వారిని ఉద్దేశించి ఉపన్యసిస్తూ ఇంకా ఇట్లా అన్నారు: "సేవాదళం కర్తవ్యం శ్రమపడి, నిర్మాణాత్మకమైన కృషి చేయటం. అంతేగాని ఉపన్యాసాలకు ఇంకా వేదికగా ఉపకరించటం కాదు. ఈ సేవాదళం ఇదివరలో దేశానికి ప్రయోజనకరమైనసేవ ఎంతో చేసింది. ఇకముందుకూడా అది చేయవలసిన పని ఎంతో వుంది. సేవాదళంలోనివారు మహాత్మాగాంధి చూపిన సత్యాహింసల మార్గాన్ని తు. చ. తప్పకుండా అనుసరించాలి. ప్రాణాలు బలివలసివచ్చినా సరే ఈ దళంలోని సేవకుడు దౌర్జన్యానికి దిగరాదు. దేశ సౌభాగ్యానికి, పురోగతికి కుల, మత, భాషా, రాష్ట్ర దురభిమానాలేని ఆటంకం కాకుండా చేయాలి. ఐకమత్యాన్ని పెంపొందించాలి. కలకాలంనుంచీ భారత దేశం అహింసాసిద్ధాంతాన్ని, శాంతి యుతి సహజీవన మార్గాన్ని గాఢంగా విశ్వసించింది. అందువల్లనే నేడు 'పంచశీల'ను ప్రపంచం ముందు పెట్టింది. మానవకోటి శ్రేయస్సు నిమిత్తం పంచశీల పరిపూర్తిగా పాటింపబడేటట్లు చేసే బాధ్యత సుశిక్షితులైన యువకులకు అలవాలమైన ఈ సేవాదళంమీద వున్నది. ప్రపంచపు నడక నేడు ప్రమాదభరితమైన మార్గంలో సాగుతున్నది. మానవ కోటిని సర్వనాశనాన్నుంచి రక్షించే మార్గాలన్వేషించేందుకు 'పెద్దలు' జెనీవాలోనూ, ఐక్యరాజ్య సమితిలోనూ పదేపదే కూడి మాట్లాడుతున్నారు. కాని ప్రజల హృదయాలలో, మానవులలో శాంతి కాంక్ష వేరుదన్నకపోతే వీరి ప్రయత్నాలన్నీ నిష్ఫలమైపోతాయి.

ప్రతిమండల కాంగ్రెస్‌లోనూ సేవాదళంశాఖ ఒకటి ఉండేటట్లు చూడాలనికూడా శ్రీ ధేబర్ అన్నారు.

ఉపన్యాసానికి ముందు శ్రీ ధేబర్ సేవాదళం విన్యాసాలు వీక్షించారు. ఆటలపోటీలూ, వ్యాయామ ప్రదర్శనలూ తిలకించారు.

కేరళలో స్థితిగతులు: కాంగ్రెస్‌వారి వైఖరి

పార్లమెంటులో చర్చకు సిద్ధమట 'కార్యాచరణ' వస్తుందని శ్రీ ధేబర్

భోపాల్, నవంబరు 16: కేరళలో రాష్ట్రపతి పరిపాలన ఎత్తివేయాలని కోరుకొనేవారు, ఆ రాష్ట్రంలోని కాంగ్రెసువారుగానీ తలపోయటం లేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ అన్నారు.

శ్రీ ధేబర్ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ, కేరళలో ప్రస్తుతపు స్థితిగతులు మెరుగవాలనే విషయంలో తమకెట్టి సందేహం లేదనీ, అది జరిగేటట్లు చేయవలసిన బాధ్యతి ప్రజలదీ, కేంద్ర ప్రభుత్వానిదనీ అన్నారు. తాము ఈమాట లంటున్నది పాలనా కాంక్షలపై ఆధారపడేగానీ, పాక్షిక దృష్టితో కాదనికూడా ఆయన స్పష్టం చేశారు.

కేరళలో స్థితిగతులనుగురించి కాంగ్రెస్ ఆందోళన పెల్లడించి వున్నదనీ, పార్లమెంటులో జరగబోయే చర్చల అనంతరం కార్యాచరణ ప్రారంభి మవుతుందనీ శ్రీ ధేబర్ అన్నారు.

నాగపూర్‌లో జరిగే కాంగ్రెస్ మహాసభ అనంతరం కాంగ్రెస్ అధ్యక్షి పదవినుంచి తాము తప్పుకోవటం ఖాయం అని ఆయన అన్నారు. తర్వాతి ఎంచేస్తారని ఒకరు అడగగా సాధారణ కాంగ్రెస్ సేవకుడుగా పంజాబులో పని చేస్తామన్నారు. మీ తర్వాతి అధ్యక్షులెవరవుతారన్న ప్రశ్నకు అది కాంగ్రెస్ ప్రతినిధులు తేల్చవలసిన దని ప్రత్యుత్తర మిచ్చారు.

బొంబాయి రాష్ట్రం ద్విభాషా రాష్ట్రంగా వుండటమే మంచిదని ప్రజలకు నచ్చచెప్పటానికి కాంగ్రెస్ వారు ప్రయత్నిస్తున్నారనీ, ఇది నిజంగా ప్రయోజనకరమని ప్రజలకు ఋజువు చేయటానికి కృషిజరుగుతున్నదనీ ఆయనన్నారు.

స్థానిక గుజరాతీ సమాజ్ వారేర్పాటుచేసిన సత్కారసభలో ప్రసంగిస్తూ ప్రజలు భాషా, రాష్ట్ర, మత ప్రాతిపదికలపై అంతఃకలహాలు చూపుకొని, దేశ పునర్నిర్మాణంలో ఐకమత్యంతో పాల్గొనాలని శ్రీ ధేబర్ అన్నారు.

మాస్టర్ తారాసింగ్ ఓటమి

అమృత్‌సర్, నవంబరు 16: శిరోమణి గురుద్వారా ప్రబంధక్ సంఘాధ్యక్షుని ఎన్నికకు జరిగిన పోటీలో ఆ కాలేజీవాయకుడు మాస్టర్ తారాసింగ్ ఓడిపోయారు. ఈ యన సర్దార్ ప్రేమ్‌సింగ్ లాల్‌పూరా మూడు ఓట్లతో ఓడించారు. ఈ సంఘ సభ్యుల మొత్తం సంఖ్య 161 వీరిలో 153 మంది ఎన్నికలో పాల్గొన్నారు, రెండు ఓట్లు చెల్లలేదు. శ్రీ తారాసింగ్‌కు 74 ఓటు శ్రీ ప్రేమ్‌సింగ్‌కు 77 ఓట్లు వచ్చాయి.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

లాల్‌బహదూర్‌శాస్త్రి హెచ్చరిక

భోపాల్, నవంబరు 16: పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని తూ.చ తప్పకుండా అనుసరించాలని, దీనిలో ఎంతో చిన్న తప్పిదంచేసినా దేశం నాశనమౌతుందని భారత ప్రభుత్వ వాణిజ్య పారిశ్రామిక శాఖమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ప్రజలను హెచ్చరించారు.

అఖిల భారత కాంగ్రెసు సేవాదళ సమ్మేళనానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ శాస్త్రి పైవిధంగా చెప్పారు. ఈ సమ్మేళనం మూడురోజులపాటు జరుగుతుంది. వివిధ ప్రాంతాలనుంచి దాదాపు 3,000 మంది స్వచ్ఛంద సేవకులు దీనిలో పాల్గొంటున్నారు. వారిలో చాలామంది బాలికలు వున్నారు.

కాంగ్రెసు సేవాదళం అధ్యక్షుడ ఈలాంటి సమ్మేళనాన్ని దేశంలో ఏర్పాటుచేయడం ఇది మొదటిసారి.

పొరుగుదేశాలలో ఇటీవల జరిగిన సంఘటనలనుగురించి ప్రస్తావిస్తూ శ్రీ శాస్త్రి ఇలా చెప్పారు. "కత్తి పాదు అనుసరిస్తున్న పరిణామం మార్గాన్ని విడిచిపెట్టివేయకుండా చూడడానికి భారతీయులు జాగరూకత వహించవలసివున్నది."

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వృద్ధి చెందడానికి తగినవాతావరణం దేశంలో నెలకొనేటట్లు చేయడానికి కాంగ్రెసు సేవాదళం తన కృషి చేయాలని శ్రీ శాస్త్రి విజ్ఞప్తిచేశారు.

లెబనాన్‌లో పరిస్థితి: రాజేశ్వర్ దయాళ్ వ్యాఖ్య

బొంబాయి, నవంబరు 13: పశ్చిమ ఆసియాలోని పరిస్థితి చక్కబడుతున్నదని లెబనాన్‌లో పర్యవేక్షణ సంఘంలో భారత ప్రతినిధిగా వున్న శ్రీ రాజేశ్వర్ దయాళ్ ఈ వేళ చెప్పారు.

లెబనాన్‌లో సమితి పర్యవేక్షకుల పని పూర్తి అయినట్లేనని ఆయన అన్నారు.

శ్రీ దయాళ్ బెయిరూట్ నుంచి విమానంలో నేడు ఇక్కడికి వచ్చారు. రేపు ఇక్కడనుంచి ఢిల్లీకి వెళ్లుతారు. ఢిల్లీలో కొలదిరోజులు గడిపిన తరువాత కరాచీకి వెళ్ళి పాకిస్తాన్‌లో భారత హైకమిషనరు పదవి స్వీకరిస్తారు.

టిక్కెట్టు లేకుండా చేసే ప్రయాణాన్ని అరికట్టాలి...

టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేయడం గౌరవకరమైన విషయం కాదు.

ప్రయాణీకులకు సుఖప్రయాణం చేకూర్చడం కొరకు టిక్కెట్లు లేకుండా చేస్తున్న ప్రయాణాలను పూర్తిగా అరికట్టాలి.

అట్లా చేయడానికి, దయచేసి మాకు సాయపడండి! టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తున్న వ్యక్తి మీ కంటబడిన ప్రతిసారి, టిక్కెట్లను పరీక్షచేసే ఉద్యోగికి అతనిని చూపించండి! ఈ అసౌకర్య కారణాన్ని, దేశానికి వాటిల్లుతున్న నష్టాన్ని నివారించడం నిమిత్తం, అందరి హృదయపూర్వక సహకారం అవసరం.

దక్షిణ రైల్వేచే ప్రకటించబడినది



ప్రతి పడుచు తండ్రికి రెండు సమస్యలు వున్నాయి.

ఒకటి: తన కుటుంబ నిత్యావసరములను ఎదుర్కొనుట.

రెండు: పిల్లల చదువు, కూతురు పెళ్లి, వుద్యోగ విరమణానంతరము, అయ్యే ఖర్చులకు వొక ప్రత్యేక నిధిని యేర్పాటు చేయాలి. ఇంకా ముఖ్యంగా అతనికి అకాల మరణము సంభవిస్తే అతనిని పోగొట్టుకున్న కుటుంబము వారి కొరకు నిధిని యేర్పాటు చేయాలి.

అన్నపూర్ణా హస్తము...

ఈ ఖర్చు లన్నిటికి చాలినంత డబ్బును మీరు ఎప్పుడైనా నిలవ చేయగలరా? జీవిత భీమా ద్వారా మీరు తప్పక నిలవ చేయగలరు. యిది వుభయత్రా సహాయకారి. మీ జీవిత కాలంలో కానీ, తదనంతర కాలంలో కానీ డబ్బు చాలా అవసరమైనప్పుడల్లా కొంత మొత్తము అందుబాటులో వుండగలదు అన్న నిశ్చిత వుద్దేశంతో సక్రమంగా అదా చేయడానికి జీవిత భీమా దోహద మిస్తుంది.

మీ భావిజీవిత ప్రణాళికలో యే వొక్క సమస్యనైనా పరిష్కరించగల జీవిత భీమా పాలిసిలను గురించి లైఫ్ ఇన్‌స్యూరెన్స్ యేజెంటును అడిగి తెలుసుకోండి.

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా



Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 7 Thambu Chetty St, Madras-1. Editor S. Sambhu Prasad.